భాస్కర శతకము

శ్రీరస్తు

భాస్కరశతకము

టీకా తాత్పర్య సహితము.

సత్యవోలు అప్పారావుగారిచే వ్రాయబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు

రాజమహేంద్రవరము.

బుక్కు సెల్లర్సు అండు పబ్లిషర్సు

మాదేటి సన్యాసయ్యా అండ్ సన్సు

వారిచే ప్రకటితము.

రాజన్ ముద్రాశాలలో, ముద్రింపబడినది.

రాజమహేంద్రవరము

1924.

[వెల 0—4—0



శ్రీరస్తు.

భాస్కరశతకము

ప్రకాశిక.

భాస్కరశతక మిరువురుకవులు రచించిరని కొందఱును మారన వెంకయ్య యనుకవి రచించెనని కొందఱును జెప్పుచున్నారు. శతకములు రచించినకవులు చాలమంది తమనామములఁ బద్యములఁ బొందుపఱచుచువచ్చిరి మకుటములయందు లేమింజేసి నే డిట్టియనుమానము మనకుఁ గలుగుటకుఁ గారణ మయ్యె. ఎవ్వరు రచించినను నందలిసారమును గ్రహించుటయె ముఖ్యమై యున్నది. పెక్కుతావుల పాదపూరణము లగు వ్యర్థపదము లున్నను మొత్తముమీఁద రసవంతములు నీతిదాయకములు న్యాయమునకు బదసంఘటితములు భావపూరితములు నైనశతకములలో నిదియు నొక్కటి యని కవిత్వసార మెఱింగినవారు తలంపకపోరు. పూర్వకవులు శతకములలోఁ దమకవితాప్రౌఢిమఁ జూపుచు వచ్చిరి. ఇక్కవియు నట్లె తనకవిత్వప్రౌఢిమ యెల్లరు చదివినవారు గ్రహింపవలె నను తలంపుతో రచించె. కావున చదువరు లిందలిసారము గ్రహింతురు గాక యని కోరుచు సవినయముగ విరమించుచున్నాను. మఱియు నీశతక మకారాదిగ వ్రాసినవానిలో నొక్కటిగ నున్నది.

ఉ. శ్రీగలభాగ్యశాలిఁ గడుఁ జేరఁగ వత్తురు తారు తారె దూ
రాగమనప్రయాసమున కాదటఁ గోర్చియు నైన సల్వ స
ద్యోగము చేసి రత్ననిలయుండని కాదె సమస్తవాహినుల్
సాగరుఁ జేరుటెల్ల ఘనసన్నుత సుస్థిరమూర్తి భాస్కరా. 1

టీ. మునిసన్నుత=తపస్వులచే కీర్తింపఁబడువాఁడా, మద్గురుమ = నన్ను కాపాడువాఁడా, (గురువు=విద్యనేర్పునతఁడు, ఇట గురువనఁగను యిష్టదైవ మగుసూర్యునకును నన్వయము) భాస్కరా=సూర్యుఁడా, సవాహినుల్=అన్నినదులు, రత్న+నిలయుండు=(వజ్రము, వైడూర్య, పద్మరాగము, మరకతము, నీలము, గోమేధికము, పవడము, ముత్యము, పుష్పరాగము,) అను నవరత్నములకు గని యైనవాఁడు. (రత్నములే యిల్లుగా, గలవాఁడని యర్థాంతరము) అని, కాదె=కాదా, సాగరున్=సముద్రుని. చేరుటెల్ల=చేరుచుండుట, (అట్లె) శ్రీగలభాగ్యశాలిన్=సంపద గలవానిని, దూరా...ప్రయాసమునకున్=దూరమునుండి వచ్చుట యనుకష్టమునకు, ఓర్చియున్=సహించియు, నిల్వన్=(వానికడ) నివసించుటకు, కోరుదురా...తమంతటతామే, ఉద్యోగము చేసి=ప్రయత్నించి, చేరఁగవత్తురు=దరిఁజేరుదురు.

తా. రత్నములకు నిలయుండైనసముద్రుని దూరముగఁ బ్రవహించినను నదులు చేరునట్లు సంపద కలవానిని జనులంతటతామే ప్రయత్నించి యాశ్రయింతురు.

ఉ. అంగన నమ్మరాదు తనయంగము కేకయుఁ డానిమహాబలాన్విత వె
భంగుల మాయలొడ్డి చెలువంబు వలపెట్టుచు నైక యైన సా
రంగధరుం బదంబులు కరంబులు గోయఁగఁ జేసెఁ దొల్లి
త్రాంగి యనేకముల్ నుడువ నేటికి యుక్తులు వన్నె భాస్కరా.

తొల్లి రాజరాజనరేంద్రుఁ డనువాఁ డొకఁడు తనకొమరుఁడగు సారంగధరునకు వివాహము సేయఁ దలంచినకన్య యగుచిత్రాంగిని తానె వివాహమయ్యెననియు, నాచిత్రాంగి తనువలచిన సారంగధరుఁడు తనకోర్కె నీడేర్పమి నపనిందవేసియుఁ దనభర్తయు నగునరేంద్రునితో నేరములు చెప్పి కాలుసేతులు నఱికించెననియు నొకకథ గలదు. అది యెచ్చట జరిగెనో తెలియదు, కాని యాంధ్రదేశమును బరిపాలించినరాజరాజనరేంద్రుని కథ

నంటఁగిట్ట చరిత్ర నెఱుఁగనివారు భ్రమియించుచున్నారు. వేఁగిదేశమునకు రాజధాని యైనరాజమహేంద్రవరమున నుండి పరిపాలించునట్టి జైనరాజ రాజనరేంద్రుఁడు కాంచీపురము రాజధానిగఁ జేసికొని చోళరాజ్యము నేలు చున్న కుళోత్తుంగ చోళునికూఁతు వైయమ్మంగదేవిని వివాహమాడి శాలివా హనశకము ౯౪౪ సంవత్సరమునకు సరియైన క్రీస్తుశకము 1022 సంవత్సర మున పట్టాభిషిక్తుఁడైనట్లు శాసనములు గాటుచున్నవనియు, నితనికి యమ్మంగ దేవివలనఁ గలిగినకుమారుఁడు కుళోత్తుంగ చోళుఁ డనునామాంతరముగలవాఁడు నగు రాజేంద్రచోళుఁడు తన మేనమామ రాజేంద్రచోళునికూఁతు మధు రాంతకిదేవిని వివాహమై మేనమామకుమారుఁడగు వీరదేవుఁ డనువాని జయించి చోళరాజ్యమును వేఁగిదేశమునకుఁ గలిపి క్రీ. శ. 1077 వ సంవత్సరమునఁ దనపినతండ్రి యైనవిజయాదిత్యుని వేఁగిరాజ్యపాలనమునకు నియమించి తాను చోళరాజ్యము నేలుచుండె ననియును, చరిత్రకారులు చెప్పుచున్నారు, శాసన ము లీవిషయమును యథార్థము సేయుచున్నవి. సామాన్యజను లన్యాయము గఁ నరేంద్రమహీశుఁడు నాంధ్రభాషాపోషకుఁడు, కవిజనాగ్రగణ్యుఁడు నుత్తమక్ష త్రియవంశసంభూతుఁడు కవిజనాశ్రయుఁడు నగురాజరాజనరేంద్రుని [illegible] గనాఁగంధరుండని పై నంటుగట్టి పొరపడి కొడిగట్టిరి న్యాయముకాదు.

టీ. భాస్కరా, అంగనక్ = స్త్రీని, నమ్మరాదు = నమ్మఁగూడదు. నిశ్చ యించి కపురాని = తెలివితేటలు కాని, మహాబలాఢ్యుఁడై = గొప్పబలము గలవాని (నైన) నేకభంగులన్ = అనేకమార్గములు, మాయలు + పన్ని = మాయలు పన్ని, చెఱుపక = నశింపఁజేయుటకు, వెంటపెట్టక = ప్రయత్నించును, వివేకధనుక = జ్ఞానధనుఁ డైనసారంగధరుని, పదంబులు = పాదములు, కరంబులు = చేతులు, నుడువరా నికుయుక్తులు = చెప్పరానిమాయలు, పన్ని, తోల్లి = మునుపు, చిత్రాంగి = చిత్రాం గి యనుపేరు గలయాఁడుది, కోయఁగఁ = నఱుకునట్లు చేసె.

తా. భాస్కరా! స్త్రీని నమ్మరాదు. తనవశము కాని బలవంతుని నైతె మనేకభంగుల మాయలు పన్ని చంపఁ జూచును. జ్ఞానధనుఁ డై

సారంగధరుని కాలుసేతులు చెప్పున [illegible] పన్ని తొల్లి చిత్రాంగి యనునాఁడుదాని నతిక్రమింప లేదే.

ఉ. అక్కఱపాటు వచ్చు సమయంబునఁ జుట్టము లొక్కరొక్కరి
న్మక్కువ [illegible] యుక్తమేసుమీ
యొక్కట నీటిలో [illegible] నోడల [illegible] బండ్లు నోడలున్
నెక్కి వచ్చుచుండుటలు [illegible] భాస్కరా.

టీ. భాస్కరా! అక్కఱపాటు=ప్రయోజనము, వచ్చు సమయంబునన్=వచ్చు వేళ, చుట్టములు=[illegible], ఒక్కరు+ఒక్కరిన్=ఒకరినొకరు, మక్కువన్+[illegible] + కాపాడుట [illegible] =స్నేహమునకు మాపఁగ......[illegible] చింపఁగా, [illegible], ఒక్కట=ఒకానొకప్పుడు, నీటిలోన్=నీటియందు, [illegible] మీఁద, బండ్లును, మెట్టున్=మెట్టుభూమియందు, [illegible], ఓడలున్=ఓడలును, ఎక్కి [illegible], వచ్చుచుండుట [illegible] ప్రత్యక్షము, కాదె.

తా. బంధువు లగువారు పరస్పరసహాయము జేసికొనుట మిక్కిలి యొప్పిదము. ఎట్లనఁగా బండ్లమీఁద నోడలు నోడలమీఁద బండ్లు నడచుట మనము చూచుచున్నాము కదా.

చ. అడిగినయట్టి యాచకుల యాసలెఱుంగక లోభవర్తియై 2
కడపిన ధర్మదేవత యొకానొకయప్పుడు [illegible] వాని క
య్యెడల [illegible] పాలు తమ కిచ్చునె యెచ్చటనైన లేఁగలే
గుడువఁగ నీనిచోఁ గెరలి గోవులు తన్నును గాక భాస్కరా.

టీ. లోభవర్తియై=పిసినిగొట్టుతనము కలవాఁడై, అడిగినయ.... యాచకుల=కోరినయాచకులతో [illegible], ఎఱుంగక=తెలిసికొనక, కడపిన=[illegible]

పైన, వానికిన్=అలోభికి, ఒకానొకయప్పుడు=ఒకొక్కవేళ, ధర్మదేవత=దైవము, ఈఁడు=ఇయ్యఁడు. అడ్గన్=అడిగియేగాక, గోవులు=ఆవులు, లేఁగల్=లేఁగదూడలను కుడువఁగనీనిచో=కుడువనీయకున్నయెడల, కెరలి=సంతోషించి, పాలు, తేపకిచ్చునె=తేపకిచ్చునా, తన్నునుగాక=తన్నునుగాని, భాస్కరా.

తా. అర్థులకు పెట్టక తాను తినవలెనని తలంచు లోభికి దైవము తానుఁ గైకొని సంపద లీయఁడు. ఎట్లనఁగా గోవులు లేఁగలను గుడువకుండఁ బాలిచ్చుట గలదె.

చ. అతిగుణహీనలోభికిఁ బదార్థము గల్గిన లేక యుండినన్
మితముగఁ గాని కల్మి గలమీఁదటనైన భుజింపఁ డింపుగా
సతమని నమ్మి దేహమును సంపద నేఱులు నిండి పాఱినన్
గతుకఁగఁ జూచుఁ గుక్క తనకిట్టడమీఱక యెందు భాస్కరా

టీ. అతి...లోభికిన్, అతిగుణ=మిక్కిలిగుణముచేత, హీన=తక్కువైన (అనగా మంచిగుణములు లేని), లోభికిన్=పిసినిగొట్టువానికి, పదార్థము=వస్తువు, కల్గినన్=ఉన్నను, లేకయుండినన్=లేకపోయినను, మితముగన్=నియమముగానే, కాని, కల్మి=సంపద, కలమీఁదటనైన=ఉన్నవాఁడైనను, ఇంపుగాన్=తృప్తిగా, భుజింపఁడు=తినఁడు, దేహమును=శరీరమును, సంపదన్=సంపదను, సతమని=శాశ్వతమని, నమ్మి. కుక్క, ఏఱులు=నదులు, నిండిపాఱినన్=నిండ ప్రవహించినను, తనకిట్టడన్=తననియమము, మీఱక=తప్పక, కతుకఁగ=నాలుకతో నందికొనఁగ, చూచు,

తా. నదులు నిండిపాఱుచున్నను గుక్క తననియమము ననుసరించి నాలుకతో గతుకఁ జూచినట్లు, పిసినిగొట్టుతనము గలవాఁడు సంపద గలిగినవాఁడైన, తననియమముదప్పక స్వల్పముగానె తినునుగాని కడుపార భుజింపఁడు.

చ. అదను దలంచి కూర్చి ప్రజ నాదర మొప్ప విభుండు కోరినన్
గదిసి పదార్థ మిత్తు రటు కాక వెగంబె కొట్టి తెం డనన్
మొదటికి మోసమౌఁ బొదుగుమూలము గోసినఁ బాలుగల్గునే
పిదికినఁగాక భూమిఁ బశుబృందము నెవ్వరికైన భాస్కరా. ౬

టీ. భాస్కరా! అదను = సమయము, తలంచు = ఆలోచించి, ప్రజన్ = జనులను, విభుండు = రాజు, ఆదరమొప్పన్ = ప్రేమతోడ, కూర్చి = చేరదీసి, కోరినన్ = కోరఁగా, కదిసి = సమీపించి, పదార్థము = వస్తువు, ఇత్తురు = ఇచ్చెదరు, అటు కాక = ఆవిధముగాక, కొట్టి = దండించి, తెండు + అనన్ = తెమ్మనఁగా, మొదటికిన్ = తొలిపెట్టుబడికి [illegible], మోసమౌన్ = చెరుపుగలుగును, పశుబృందము = గోసమూహము, పిదికినఁగాక, పొదుగుమూలము కోసినన్ = పొదుగు మొదలు కోయఁగా, పాలు, కలుగునే = ఉండునే.

తా. భాస్కరా! గోవులు తమ్మాదరించి మీఁదు పిదికినపుడు పాలిచ్చును కాని పొదుగుమూలము గోసిన పాలియ్యవు. అట్లు ప్రజల నాదరించి రాజసౌఖ్యమునకు భంగము కలిగింపక చెప్పుతో కోరినవస్తువును నొసంగ గలరు కాని బాధించి సాధింపలేక మొదటికే మోసము తెచ్చుకొనునని తాత్పర్యము.

చ. అనఘునికైనఁ జేకుఱు ననర్హుని గూడి చరించినంతలో
మనమెరియంగ నప్పు డవమానము కీడు ధరిత్రియందు నే
యనువుననైనఁ దప్పదు యదార్థము తానది యెట్లులన్నచో
నినుమునుగూర్చి యగ్ని నలయింపరె సమ్మెటపెట్టు భాస్కరా

టీ. భాస్కరా! ధరిత్రియందున్ = భూమియందు, అనఘునికైనన్ = పాపములేనివాని (జితేంద్రియుఁడవు) వానికైన, అనర్హునిన్ = యోగ్యతలేనివాని

(దుర్మార్గుని) కూడి = చేరి, పెంచుకొనుట = పెరిగినమాత్రమున, పనము = మనస్సు, ఎరయంగన్ = పరిశీలింపఁగా, అపమానము = నింద, క్రీడ = ఆపద చేకుఱున్ = సంభవించును, ఏయుపాయమునైనను = ఏగురుపాయమునకైనను, తప్పవు యత్నాలను = నిశ్చయము, అడగొట్టులన్నన్ = అడిగేపగిదిన, సమ్మెటపెట్టున్ = సమ్మెట దెబ్బ, ఇనుమునుఁగూర్చి, అగ్నిన్ = ఇనుమునుఁ గాల్చిన నిప్పును, అంటించు దెబ్బ = క్రిసుపెట్టుదా.

భా. గుణవంతుఁడు దుర్మార్గునితోఁ గూడి వర్తించునంతనె వానికి పరితాపము కలిగించు నపకీర్తియు నాపదయు సంభవించును. ఎట్లన, యినుముతోఁ గూడినంతమాత్రమున నగ్నికి సమ్మెటదెబ్బలు కలుగుటలేదే. అట్లే దుర్మార్గునికి గలుగు నని భావము.

చ. అలఘుగుణప్రసిద్ధుఁ డగునట్టిఘనుండొకఁ డిష్టుఁడై తనున్
తలఁచి యొకించు కేమిడిన వానికి మిక్కిలిమేలు సేయుఁగా
తెలిసి కుచేలుఁ డొక్కకొణిఁగెండటుకుల్ దనకిచ్చినన్ మహా
ఫలదుఁడు కృష్ణుఁ డత్యధిక భాగ్యము లాతని కీఁడె భాస్కరా! 8

టీ. భాస్కరా! అలఘు...ఘనుఁడు, అలఘు = చిన్నది కాని (అనఁగా గొప్పది యగు) గుణప్రసిద్ధుఁడు = గుణములచే వన్నెకెక్కినవాఁడు, అగునట్టిఘనుండు = అయిన గొప్పవాఁడు, ఒకఁడు, ఇష్టుఁడై = మిత్రుఁడై, తన్నున్, తలఁచిన = కోరి, ఒకించుక = మిక్కిలికొంచెమైనను, ఏమిడినన్ = ఏమిచ్చినను, వానికి, మిక్కిలి, మేలు సేయు = చాల మేలు సేయును, తెలిసి = (మిత్రుఁడని) యెఱిఁగి, కుచేలుఁడు, ఒక్కకొణిగెండటుకుల్ = ఒక్కపిడికెడటుకులు (కొణిదిలి = పిడికిలి) తనకిచ్చినన్ = (కృష్ణుని)కియ్యఁగా, మహాఫలదుఁడు = గొప్పదానముల నిచ్చువాఁడు, (అగు) కృష్ణుఁడు, అత్యధిక భాగ్యములు = మితిలేనిసంపదలు ఆతనికిన్ = ఆకుచేలునకు, ఈఁడె = ఇయ్యఁడా.

భా. తనమిత్రుఁడైన కుచేలుఁడు పిడికెడటుకులు ప్రేమచే నొసంగినం

కుమాత్రమున గొప్పదాత యైనకృష్ణుఁడు వానికి మితిలేనిసంపద లిచ్చి రక్షించెను. శ్రీకృష్ణునిసహాధ్యాయి యైనకుచేలునిచరిత్రము భాగవతమునఁ గలదు.

చ. అవనివిభుండు నేరుపరి యై చరియించినఁ గొల్చువార లె
ల్లవగుణు లైన నేమి పను లన్నియుఁ జేకుఱుఁ వారిచేత, నే
ప్రవిమలనీతిశాలి యగురామునికార్యము మర్కటంబులే
తవిలి యొనర్పవే జలధిదాటి సురారులఁ ద్రుంచి భాస్కరా ?

టీ. భాస్కరా! అవనివిభుఁడు = ఇలయేలిక, నేరుపరి యై = నేర్పుగలవాఁడై, చరియించినన్ = మెలఁగిన, కొల్చువారలు = సేవించువారు, ఎల్లన్ = ఏపగిది, అవగుణులు = దుర్గుణములు కలవారు ఐన నేమి, వారిచేతనే = అల్పగుణములు కలవారిచేతనే, పనులన్నియున్ = వ్యవహారము లన్నియు, చేకుఱున్ = నెఱవేఱును, ఎట్లన = ఏవిధమున నన, ప్రవి...శాలి, ప్రవిమల = నిర్మల మైన, నీతిశాలి = సకలనీతులు నెఱింగినవాఁడు, అగు రామునికార్యము = అగు శ్రీరామునికార్యము, మర్కటములె = వానరములె, తవిలి = పూని, జలధిన్ = వారాశిని, దాటి, సురారులన్ = (దేవతలకు విరోధు లైన) రాక్షసులను, త్రుంచి = చంపి, ఒనర్పవె = చేయవా?

తా. రాజు నీతివిశారదుఁడై ధర్మమార్గానుచరుఁడై యుండునేని, కొల్చువారు దుర్మార్గు లైనను, వానరములు శ్రీరామచంద్రుని వెన్నంటి సముద్రముదాటి రాక్షసుల సంహరించి సకలకార్యములు నొనర్చినయటువలె సర్వము నెఱవేరును.

ఉ. ఆదర మింత లేక నరుఁ డాత్మగలోన్నతి మంచివారికిన్
భేదము చేయుటం దనదుపేర్మికిఁ గీఁడగు మూలమెట్లమ
ర్యాద హిరణ్యపూర్వకశిపన్ దనుజుండు గుణాఢ్యుఁ డైనప్ర
హ్లాదున కెగ్గుచేసి శ్రీయుంబును బొందఁడె మున్ను భాస్కరా.

టీ. భాస్కరా! నరుఁడు=మానవుఁడు, ఆదరము=దయ, ఇంతలేక=కొంచెమైనను లేక, ఆత్మబలోన్నతి=తనబలాతిశయమున, మంచివారికిన్=యోగ్యులకు, ఖేదము చేయుటన్=వేదిమిచేయుట, తనదు పెంపికిన్=తనగౌరవమునకు, కీడగు=భంగమగును, మూలమెట్లు=కారణమేమి, అమర్యాద=చెడుబుద్ధిని, మున్ను=మునుపు, హిరణ్యపూర్వకశిపుఁ డనుదానవుండు, హిరణ్య=హిరణ్యశబ్దము, పూర్వ=ముందుగల, కశిపుఁ డను దానవుండు=కశిపుఁడను రాక్షసుఁడు, గుణాఢ్యుఁడు=సుగుణములకు నిలయుఁడు, ఐన ప్రహ్లాదునకున్=అయిన ప్రహ్లాదుఁడనెడువానికి, ఎగ్గు=కీడు, చేసి, ప్రళయంబును=నాశనమును, పొందఁడె=పొందఁడా. పొందెనని భావము.

తా. దయలేని మనుజుఁడు బలవంతుఁడై సమర్థులగు మంచివారికి [illegible] గుణవంతుఁడైన ప్రహ్లాదునకు కష్టముచేసిన హిరణ్యకశిపునట్లు నాశము నొందును. ప్రహ్లాదచరిత్ర భాగవతమున గలదు.

ఉ. ఆరయ నెంతనేర్పరికి నైన చరించిన వానిదాపునన్
గారవ మొప్పఁ గూర్చునుపకారిమనుష్యుఁడు లేక మేలుచే
కూరద దెట్లు హత్తుగడగూడునె చూడఁ బదాఱువన్నెబం
గారములోననైన వెలిగారము కూర్చకయున్న భాస్కరా 11

టీ. భాస్కరా! ఆరయన్=యోచింపఁగా, ఎంతనేర్పరికిన్=ఎంతనేర్పు గలవాఁడు, అయి చరియించినన్=అయిన ప్రవర్తించుచున్నను, వానిదాపునన్=వాని దగ్గఱ, గౌరవము ఒప్పన్, కూర్చునుపకారిమనుష్యుఁడు=సమకూర్చునుపకృతి చేయుమానవుఁడు, లేక, మేలు=మంచితనము, చేకూరదు [illegible], అది యెట్లు, చూడ=యోచింపఁగ, పదాఱువన్నెబంగారములోనైనన్=పదాఱువన్నె బంగారులోనైనను, వెలిగారము, కూర్చకయున్న=చేర్చకున్నచో, హత్తుగడ గూడునె=అతుకుకొనుట సంభవించునా?

తా. పదాఱువన్నెబంగారమైనను వెలిగారము కలియకుండ నదుకు

కొననియట్లు మంచివానికైనను గౌరవనీయుఁడగువానితోఁ గూడి చరింపని యెడ మంచికీర్తి రానేరదు.

ఉ. ఈక్షితి నర్థకాంక్ష మదినెప్పుడు వాయక లోకులెల్ల సం
రక్షకుఁ డైనసత్ప్రభుని రాకలఁ గోరుదు రెందుఁ జంద్రికా
పేక్షఁ జెలంగి చంద్రుఁ డుదయించుదినంబున కై చకోరపుం
బక్షులు చూడవే యెదు రపారముదంబునఁ బూని భాస్కరా

టీ. భాస్కరా! ఈక్షితిన్ = ఈమేదినియందు, ఎల్లలోకులు = అందఱు మానవులు, అర్థకాంక్షన్ = ధనాశను, ఎప్పుడు = అనవరతము, వాయక = వదలక, సంరక్షకుఁడు = కాపాడువాఁడు, ఐనసత్ప్రభునిరాకల = ఐనమంచియేలిక యొక్క వచ్చుటను, ఎందున్ = ఎప్పుడును, కోరుదురు, చంద్రికాపేక్షన్ = వెన్నెలపై గలపేరిసను, చెలంగి = సంతోషించి, చంద్రుఁడు = వెన్నెలదొర, ఉదయించుదినంబునకై = తోచునంతమునకు (లేక సమయమునకు) చకోరపుంబక్షులు = చకోరాకపక్షులు, అపారముదంబున = పట్టరానిసంతోషమున, ఎదురుచూడవే = ఎదురుచూడవా?

తా. మానవులు తమక్షేమమునుగోరి కంటినిరెప్పవలె కాపాడు రాజును సందర్శించుటకు వెన్నెలపులుగులు చంద్రునిరాక నిరీక్షించునదువున నెదురు చూచుచుందురు.

ఉ. ఈజగమందుఁ దామనుజుఁ డెంతమహాత్మకుఁ డైన దైవమా
తేజము తప్పఁ జూచునెడఁ ద్రిమ్మరి కోల్పడు నెట్లనన్ మహా
రాజకుమారుఁ డైన రఘురాముఁడు గాల్నడఁ గాయలాకులున్
భోజనమై తగన్వనికిఁ బోయి చరింపఁడె మున్ను భాస్కరా

టీ. భాస్కరా! మనుజుఁడు = నరుఁడు, తానెంతమహాత్మకుఁడైనన్ = ఎంతప్రజ్ఞగలవాఁడైనను, దైవము = పరమాత్ముఁడు, ఆతేజము = ఆప్రభావము,

తప్పఁజూచునెడ=మార్పునెంచునెడ, త్రిమ్మరి=త్రిప్పఁబడి, కోల్పడు=పోఁ గొట్టుకొనును, ఎట్లన, మహారాజకుమారుఁడైనరఘురాముఁడు=(దశరథ) మ హారాజకుమారుఁడైనశ్రీరాముఁడు, కాల్నడ=కాలినడకను, వనికి=వనము నకు, పోయి, కాయలాకులున్=కాయలు, ఆకులు, తినుభోజనమై=తనకు భుజింపఁదగినదై, తగన్=ఉండ, చరింపఁడే=సంచారము చేయఁడా.

తా. మానవుఁ డెంతశ్రేష్ఠుఁడైనవాఁ డైనను, దైవోపహతుఁ డైనప్పు డు, దశరథమహారాజకొడుకు శ్రీరామచంద్రుఁడు మహారణ్యమున బలుకష్ట ములు పడినట్లు ప్రజ్ఞాహీనుఁడై చిక్కులం బడును.

చ. ఉరుకరుణాయుతుండు సమయోచిత మాత్మఁదలంచి యుగ్రవా
క్పరుషతఁజూపినన్ ఫలము గల్గుట తథ్యముగాదె యంబుదం
బుఱిమినయంతనే కురియకుండునె వర్షము లోకరక్షణా
స్థిరతరపౌరుషంబున నశేషజనంబు లెఱుంగ భాస్కరా. 14

టీ. ఉరుకరుణాయుతుండు=మిక్కుటమైన దయతోఁ గూడినవాఁడు, సమయోచితము=సందర్భమునకుఁ దగినది, ఆత్మన్=మనస్సునఁ, తలంచి=ఆలో చించి, ఉగ్ర...పరుషత, ఉగ్ర=తీవ్రమైన, వాక్=మాటయొక్క, పరు షతన్=కాఠిన్యమును, చూపినన్=చూపినప్పటికిని, ఫలము=(వానివలని) లాభము, కల్గుట=పొందుట, తథ్యమేకదా=తప్పనిదేకదా, ఎట్లన, అంబుద ము=(నీటిని ఇచ్చునది) మేఘము, ఉఱిమినయంతనే=గర్జించినంతమాత్రము నను, అశేషజనంబులు=అందఱుజనులును, ఎఱుంగన్=తెలిసికొనునట్లు, లోక రక్షణ=లోకమును సంరక్షించుటయందు, స్థిరతరపౌరుషంబునన్=కదలని ప రాక్రమముతో, వర్షము=వాన, కురియకుండునే=వర్షింపకుండునా?

తా. లోకభయంకరమైనగర్జనము సేయుమేఘము, సకలజీవరాసుల సంరక్షించుచు వర్షముగురిపించినట్లు దయాంతరంగము గలమానవుఁడు పరుషవా క్య మాడినను ఫలములు నిచ్చును.

ఉ. ఉరుగుణవంతుఁ డొడ్లు దన కొండపకారము సేయునప్పుడుం
బరహితమే యొనర్చు నొకపట్టున నైనను, గీడుఁ జేయఁగా
నెఱుఁగఁడు నిక్కమే కద యదెట్లనఁ గవ్వముఁబట్టి యెంతయున్
దరువఁగఁ జొచ్చినం బెరుఁగు తాలిమి నీయదె వెన్న భాస్కరా

టీ. భాస్కరా! ఉరుగుణవంతుఁడు=మిక్కిలిగుణము గలవాఁడు, ఒడ్లు=ఇతరులు, తనకు, ఒండపకారము=ఒకకీడు, సేయునప్పుడున్=చేయువేళ, పరహితమే=ఇతరులకు మేలే, ఒనర్చు=చేయును, ఒకపట్టుననైనను=ఒకప్పుడైనను, కీడు=అపకారము, చేయఁగా=చేయుట, ఎఱుంగఁడు, నిక్కమేకద=సత్యమేకద, అదెట్లన, కవ్వము=పెరుఁగుచిలుకు సాధనమును, పట్టి, ఎంతయుందరువఁగ=మిక్కిలిచిలుకఁగ, పెరుఁగు, తాలిమి=ఓర్పు(తో) వెన్న=నవనీతము, ఈయదె=ఇయ్యదా? ఇచ్చు ననుట.

తా. పెరుఁగు కవ్వముచేఁ జిలుకఁగను, నోరిమితో దనయందున్న వెన్న నిచ్చునట్లు సజ్జనుఁడు తన్ను బాధించువారికైనను నుపకారము సేయుచునే యుండును.

చ. ఉరుబలశాలి నంచుఁ దను నొల్లనియన్యపతివ్రతాంగనా
సురతముఁ గోరెనేని కడు సుమ్మది భూతికిఁ బ్రాణహానికిన్
శిరములు గూలె రాఘవునిచే దశకంఠుఁడు ప్రేమఁగోరి తా
నెఱుఁగక సీతకాసపడి యిష్టుల భృత్యులఁగూడి భాస్కరా

టీ. భాస్కరా! ఉరుబలశాలినంచు=మిక్కిలిబలము కలవాఁడ నని తను=తన్ను, ఒల్లని=ఇష్టపడని, అన్యపతివ్రతాంగనా=పరకాంతయొక్క, సురతము=రతికేళి, కోరెనేని, అదిభూతికి=అది సంపదకు, కడుసుమ్ము=అంత్యమేసుమా! ప్రాణహానికిన్=(మఱియు) ప్రాణమునకు అంత్యము, దశకంఠుఁడు=రావణుఁడు (పదిశిరములు కలవాఁడు) ఎఱుంగక=తెలియక

లకు, సీతకు=సీతాదేవికి; ఆసపడి=ఆసించి, ఇష్టుల=ప్రేమగలవారిని, భృత్యుల=సేవకులను, గూడి=గూడుకొని, శిరములు=తలలు, రాఘవునిచే=శ్రీరామచంద్రునిచేత, కూల=కూలిపోవ, త్రుంగిపోవఁడే=చావఁడా.

తా. అన్యకాంతల నాశించిన బలశాలి యైనను సంపదలనుగోని శ్రీరామచంద్రుని సతికాంత నాశించిన రావణునివలె నశించును.

ఉ. ఊరక వచ్చుఁ బాటుపడకుండిననైన ఫలంబదృష్ట మే
పారఁగఁ గల్గువానికి, బ్రయాసము నొందిన దేవదానవుల్
వారలటుండఁగా నడుమవచ్చిన శౌరికిఁ గల్గఁగాదె శృం
గారపుఁబ్రోవు లచ్చియును గౌస్తుభరత్నము రెండు భాస్కరా

టీ. భాస్కరా! అదృష్టము=భాగ్యము (సుకృతము), ఏపారఁగ=పెంపొందునట్లు, కల్గువానికి=కలుగు మానవునకు, పాటుపడక+ఉండిననైన=కష్టపడకుండినను, ఫలంబు=లాభము, ఊరకవచ్చు, ఎట్లన=ఏవిధమున ననఁగా, ప్రయాసము=శ్రమ, ఒందిన=చెందిన, దేవదానవుల్=దేవతలు, రాక్షసులు, అటుండఁగా=(కష్టపడుచు) ఆవిధమున నుండఁ, నడుమ=మధ్యను, వచ్చిన శౌరికి=ఏతెంచిన హరికి, శృంగారపుఁబ్రోవు=సౌందర్యమునకు నిలయము, (అగు) లచ్చియును=సిరియు, కౌస్తుభరత్నము=కౌస్తుభమను పేరుగల రత్నము, రెండును, కల్గఁగాదె=చేకూరెను కదా.

తా. దేవదానవులు మందరగిరిని కవ్వముగ, వాసుకిని దరత్రాడుగఁ జేసి పాలసంద్రమును ద్రచ్చుచు నాయాసపడుచుండ నడుమ వచ్చినశౌరికి పాలకడలి జనించి యసమానసౌందర్యమున నలరారు లచ్చియు, గనులపండువు సేయు కౌస్తుభము నొకెట్లు శ్రమపడకుండ నదృష్టవంతులకు ఫలము చేకూరును.

ఉ. ఊరక సజ్జనుం డొదిగియుండిననైన దురాత్మకుండు ని
ష్కారణ మోర్వలేక యపకారము చేయుట వానివిద్యగా

చీరలు నూటఁటంకములు చేసెడివైనను బెట్టె నుండఁగాఁ
జేరి చినింగిపోఁ గొఱుకుచిమ్మట కేమిఫలంబు భాస్కరా 18

టీ. ఊరక = మిన్నక, సజ్జనుండు = మంచివాఁడు, ఒదిగియుండిననైన = అడఁగియున్నను, దురాత్మకుండు = దుష్టుఁడు, నిష్కారణము = పనిలేకుండ, ఓర్వలేక = సహింపలేక, అపకారము = అపకృతి, చేయుట, వానివిద్య కా = వాని నేర్పరితనమే కదా. ఎట్లన = ఏవిధముననన, చీరలు = బట్టలు, నూటంకములు = నూఱువరహాలు, చేసెడివి = విలువయైనవి, ఐనను, పెట్టె = పెట్టెయందు, ఉండఁగా, చేరి = దగ్గరి, చినింగిపోన్ = ముక్కలగునట్లు, కొఱుకుచిమ్మటకున్ = కొఱుకుచిమ్మటపురుగునకు, ఏమిఫలంబు = ఏమిలాభము? లాభము లేదని భావము.

తా. పెట్టెలో దాచినబట్టల చిమ్మట లకారణముగ కొట్టి పాడుచేయునట్లు, సజ్జను లొదిగియున్నను దుష్టు లన్యాయముగ వారి కపకారము చేయుదురు.

ఉ. ఎట్టుగఁ బాటుపడ్డ నొకయించుకప్రాప్తము లేక వస్తువుల్
పట్టుపడంగనేరవు నిబద్ధి సురావళిఁ గూడి రాక్షసుల్
గట్టు పెకల్చి పాల్కడలిఁ గవ్వముచేసి మథించి రంతయున్
వెట్టియె కాక యేమనుభవించిరి వారమృతంబు భాస్కరా.

టీ. భాస్కరా! ఎట్టుగన్ = ఏవిధముగ, పాటుపడ్డన్ = శ్రమపడినను, ఒకయించుక = ఒక్కకొంచెమైనను, ప్రాప్తము లేక = అదృష్టము లేక, వస్తువుల్ = పదార్థములు, పట్టుపడంగనేరవు = దొరకవు, నిబద్ధి = నిజమే ఎట్లన రాక్షసుల్ = అసురులు, సురావళి = దేవతలు, కూడి, గట్టుపెకల్చి = మందరగిరిని పెకలిచి; కవ్వముచేసి, పాల్కడలిన్ = పాలసముద్రమును, మథించిరి = త్రచ్చిరి. అంతయున్ = (వారి కష్టము) అంతయు, వెట్టియెకాక = విఫలమె కాక, వారు ఏమనుభవించిరి = ఏమిప్రయోజనముఁ బొందిరి.

తా. అమృతము నాశించి దానవులు దేవతలతో గూడి మందరగిరిని బ్రవ్వి తెచ్చి కవ్వముగఁ జేసి పాలవెల్లిఁ బ్రచ్చి పలుపాట్లు పడినను నాయ సురలకు నుంతయే నమృతము దొరకలేదు. అట్లే మానవుఁ డెంతకష్టపడిన నదృష్టము లేనప్పుడు ఫలము నిష్ఫలమై పోవును.

చ. ఎడపక దుర్జనుం డొరుల కెంతయుఁ గీడొనరించుఁగాని యే
యెడలను మేలుసేయఁ డొకయించుకయైనను జీడపుర్వు తాఁ
జెడఁ దిన నింతె కాక పుడిసెండు జలం బిడి పెంపనేర్చునే
పొడ వగుచున్న పుష్పఫలశాఖసమూహము నొక్కటైన భాస్కరా.

టీ. భాస్కరా! దుర్జనుఁడు = దుష్టుఁడు, ఎడపక = విడువక, ఒరుల కున్ = ఇతరులకు, ఎంతయున్ = మిక్కిలి, కీడు = అపకారము, ఒనరించున్ = కలిగించును కాని, ఏయెడలను = ఎప్పుడైనను, ఇంచుకయేని = కొంచెమైనను, మేలు = ఉపకారము, చేయఁడు, చీడపుర్వు, తాన్ = తాను, చెడన్ = చెడునట్లు, తిను, ఇంతియె కాని = ఇంతియె కాక, పుడిసెడు జలంబు = కొంచెము నీరు, ఇడి = పోసి, పొడవు...సమూహమున్ = పెరుఁగుచుండెడు పుష్పములతోను ఫలములతోను నుండు చెట్టును, పెంపనేర్చునే = పోషింపఁగలదా?

తా. భాస్కరా! దుష్టుఁడు పరుల కపకారము నొనరించును కాని యుప కారము నొక్కనాఁడైనఁ జేయఁజాలఁడు. చీడపుర్వు చెట్లను తిని పాడు చేయును కాని పెంచనేర్చునా?

ఉ. ఎడ్డెమనుష్యుఁ డేమెఱుఁగు నెన్ని దినంబులు గూడియుండినన్
దొడ్డగుణాఢ్యునందుఁ గలతోరపువర్తనలెల్లఁ బిజ్జఁ బే
ర్వడ్డ వివేకరీతి రుచిపాకము నాలుక గాక యెఱుంగునే
తెడ్డది కూరలోఁ గలయఁ ద్రిమ్మరుచుండిన నైన భాస్కరా

టీ. భాస్కరా! ఎన్నిదినంబులు=ఎన్నిదినములు, కూడియుండినన్=కలసియున్నను, దొడ్డగుణాఢ్యులందున్=ఉత్తమగుణములు కలవానియందు, కలతోరపు గరితెల్ల=ఉన్న మేలు పాకపునిన్నియు, స్పష్టచేతన్=సామగ్రియుచేత, పేర్పడ్డ=పేరొందిన, వివేకిరీతి=జ్ఞానము గలవానివలె, ఎడ్డెమనుష్యుఁడు=మూఢజనుఁడు, ఏమి + ఎఱుఁగు=ఏమి + తెలిసికొనఁగలఁడు, కూరలో, కలయ=కలిసి, తిరుగుచుండిననైన=తిరుగుచున్నను, తెడ్డు + అని ఆతెడ్డు, రుచిపాకము=చవియొక్కసారము, నాలుకగాక=నాలుకవలెక, ఎఱుఁగునే=తెలిసికొనఁగలదా.

తా. అనపాయము గూరలలోఁ గలిసి మెదలుచుండు తెడ్డు నాలుకవలె రుచి పాక మెఱుంగలేనివిధముగ, పండితులయందు దొడ్డగుణములు గలవానినంటి తిరుగుచున్నను మూర్ఖుఁడు వానిగుణముల నెఱుంగఁజాలఁడు.

ఉ. ఎప్పు డదృష్టతామహిమ యించుకపాటిలు నప్పు డింపుసొం
పొప్పుచునుండుఁగాక యది యొప్పనిపిమ్మట రూపుమాయుఁగా
నిప్పున నంటి యున్న యతినిర్మలినాగ్ని గురుప్రకాశముల్
దప్పిన నట్టిబొగ్గునకుఁ దా నలుపెంతయుఁ బుట్టు భాస్కరా.

టీ. భాస్కరా! ఎప్పుడు=ఏవేళ, అదృష్టతామహిమ=భాగ్యాతిశయము, ఇంచుకపాటిలు=కొంచెముండునో, అప్పుడు=ఆవేళ, ఇంపు, సొంపు=ఆనందసౌఖ్యములు, ఒప్పుచునుండుగాక=కలిగియుండునుగాని, అది=ఆయదృష్టము, ఒప్పనిపిమ్మట=లేనినాడు, రూపు=ఆనందసౌఖ్యములవాటి యాకృతి, మాయుఁగా=మాసిపోవునుగదా, నిప్పున=అగ్నికణముల, అంటియున్న=తగిలియున్న, అతినిర్మలినాగ్ని=మిక్కిలి స్వచ్ఛమైనయగ్నియొక్క, గురుప్రకాశముల్=గొప్పకాంతులు, తప్పినన్=విడబాసినయెడ, అట్టిబొగ్గునకున్=ఆబొగ్గయిన నిప్పుకకు, నలుపు=నల్లనికాంతి, తాన్=తాను, ఎంతయు బుట్టున్=విస్తారము కలుగును.

తా. నిష్ఫలకపరిశ్రమాసమైన యగ్నిహోత్రునిసంపర్కమున మిక్కిలితేజోవంతమై వెలసి లేనివాఁడు వన్నిమసితో వెలయునట్లు మానవుఁడదృష్టముగలవాఁడానందసౌఖ్యములతో విరాజిల్లుచు నదిలేనివాఁడు తోఁటి వికాసము చెడి దౌర్భాగ్యుఁడగును.

ఉ. ఏగతిఁ బాటుపడ్డఁ గలదే భువి యల్పునకున్ సమగ్రతా
భోగము భాగ్యరేఖ గలపుణ్యునకుంబలె భూరిసత్త్వ సం
యోగమదేభకుంభయుగళోత్థితమాంసము నక్కకూన కే
లాగు ఘటించు సింహము దలంచినఁ జేకుఱుఁగాక భాస్కరా.

టీ. భువి=భూమియందు, అల్పునకు=నీచునకు, ఏగతి=ఏ విధముగ, పాటుపడ్డ=కష్టపడినను, భాగ్యరేఖ=అదృష్టరేఖ, కలపుణ్యునకుంబలె=కలిగినపుణ్యాత్మునకువలె, సమగ్రతాభోగము=నిండుకొన్న సౌఖ్యము, కలదే=కలదా. లేదని భావము. భూరి=గొప్పదైన, సత్త్వ=బలముచేత, సంయోగ=కూడుకొన్న, మదేభ=(మద + ఇభ) మదపుటేనుఁగయొక్క, కుంభయుగళ=కుంభములు రెంటియందు, ఉత్ + స్థిత=(పుట్టిన) బయలువెడలిన, మాంసము, సింహము=మృగరాజు, తలంచినన్=కోరినంతనే, చేకూఱుఁగాక=దొరకునుగాక, నక్కకూనకు, ఏలాగు=ఏవిధముగ, ఘటించు=దొరకును.

తా. తలంచినమాత్రమున మదపుటేనుఁగు కుంభస్థలమునఁ గల మాంసము మృగరాజైన సింహమునకు దొరకును గాని యెంతకష్టపడినను నక్కకూనకు లభించనివిధమున నదృష్టవంతునకు గలభోగము లల్పుఁ డెంతకష్టపడినను బొందలేఁడు.

ఉ. ఏడ ననర్హుఁ డుండు నట కేఁగు ననర్హుఁడు నర్హుఁ డున్నచో
జూడఁగ నొల్లఁ డెట్లన నశుద్ధగుణస్థితి నీఁగ పూయమున్

కూడినపుంటిపై నిలువఁ గోరినయట్టులు నిల్వనేర్చునే
నూడిదవెట్టు నెన్నుదుటి చొక్కపుఁగస్తురిమీఁద భాస్కరా॥

టీ. భాస్కరా! అనర్హుఁడు=నీచుఁడు, ఏడ=ఎక్కడ, ఉండు=నిలుచునో, అటకు=ఆచోటికి, అనర్హుఁడు=(మఱియొక) నీచుఁడు, ఏగు=పోవును, అర్హుఁడు యోగ్యుఁడు, ఉన్నచో=ఉన్నతావు, చూడఁగ=చూచుటకు, ఒల్లఁడు=ఇష్టపడఁడు, ఎట్లన, ఈఁగ, అశుద్ధగుణస్థితి=అపరిశుద్ధ మగు తావునందు (నదిగాన) పూయము=చీము, కూడిన పుంటిపై=ఉన్నపుండు మీఁద, నిలువన్=వసించుటకు, కోరినయట్టులు=ఇష్టపడినట్లు నూడిదవెట్టు=కాస్కవెట్టు,(సొంపగు) నెన్నుదుటి=మంచి నుదుటియందలి, చొక్కపుఁగస్తురిమీఁద=చక్కని కస్తూరిబొట్టుమీఁద, నిల్వనేర్చునే=నిలిచి యుండగలదా.

తా. దుర్గంధమున మెలంగుసీఁగ చీముతో నిండిన పుండుపై నిలిచినట్లు కస్మని తావుల నీను కస్తురిబొట్టు పై నిలువఁజాలనివిధమున నీచుని కడ నిల్చు మఱియొకనీచుఁ డుత్తమునిచెంత నిలువఁజాలఁడు.

ఉ. ఏల సమస్తవిద్యల నొకించుక భాగ్యము గల్గియుండినన్
జాలు ననేకమార్గముల సన్నుతికెక్క నదెట్లొకో యునన్
రాలకు నేడ విద్యలు తిరంబుగ దేవరరూపు చేసినన్
వ్రాలి నమస్కరించి ప్రసవంబులు పెట్టరె మీఁద భాస్కరా

టీ. సమస్తవిద్యలన్=అన్నికళలతో, ఏల=(ప్రయోజన) మేమి? ఒకించుక=కొంచెము, భాగ్యము=సంపద, కల్గియుండినన్=ఉన్నయెడ, అనేకమార్గముల=పలువిధముల, సన్నుతి=స్తోత్రము, ఎక్కఁజాలు=చెందుటకు సరిపడును అదెట్లొకో=అది యేవిధమన - రాలకు, విద్యలు=కళలు, ఏడ=ఎక్కడ, తిరంబుగ=శాశ్వతముగ, దేవరరూపు=దేవతల పోలికగ, చేసినన్=

చెక్కిన రొసల, వ్రాలి=వంగి, నమస్కరించి=వందనముచేసి, ప్రసవంబులు=పూవులు, మీఁద=విగ్రహములపై, పెట్టరె=చల్లరా, (వ్రాలు, వాలు యొక్క రూపాంతరము).

తా. సకల విద్యలు నేర్చుట యెందునకు; ఇంచుక భాగ్య మున్నచో సకలజనులు సన్నుతింతురు. ఏవిద్యలు లేని రాళ్లు దేవతారూపములు చెక్కనంతమాత్రమున సకలజనులు సాష్టాంగనమస్కారములు నందికొనుచు పూలచే బూజింపఁ బడుచుంట లేదా. (అనఁగా) కోరికలతో దేవతావిగ్రహములఁ బూజించినట్లె ఫలాపేక్షచే భాగ్యవంతుల భూషింతురు గాని నిష్కా[illegible]లై సకలవిద్యలు నేర్చి నిర్మలజ్ఞానమున వెలయువానిని పామరులు పూజింపక చెడుదు రని భావము. అనఁగా, జ్ఞానహీను లైనవారు ధనవంతుఁడు దౌర్భాగ్యుఁ డైనను బూజింతురు కాని సత్పురుషుఁ డైన విద్వాంసుని లెక్క సేయరని తాత్పర్యము.

ఉ. ఒక్కఁడెచాలు నిశ్చలబలోన్నతుఁ డెంతటికార్యమైనఁ దాఁ
జక్కనొనర్పఁ గౌరవు లసంఖ్యులు పట్టిన ధేనుకోటులన్
జిక్కఁగనీక తత్ప్రబలసేన ననేక శిలీముఖంబులన్
మొక్కపడంగఁ జేసి తుదముట్టఁడె యొక్కకిరీటి భాస్కరా.

టీ. ఎంతటి కార్యమైన=ఎంతపనియైనను, తాన్=తాను, చక్క=బాగుగ, ఒనర్ప=చేయుటకు, నిశ్చలబలోన్నతుఁడు=కదలనిబలముచేత గౌరవింపఁబడువాఁడు, ఒక్కఁడే, చాలు. అసంఖ్యులు=లెక్కలేని, కౌరవులు=కురువంశజులు, పట్టినధేనుకోటులన్=పట్టుకొన్న గోగణములను, చిక్కఁగనీక=లొంగనియ్యక, తత్ప్రబలసేన=ఆ (కౌరవుల) గొప్పసేనను, శిలీముఖంబులన్=అమ్ములచేత, మొక్కపడంగఁజేసి=ఓటు పడఁజేసి, ఒక్కకిరీటి=అర్జునుఁడొక్కఁడే, తుదముట్టఁడె=[illegible]ర్పఁడా.

తా. తొల్లి పాండవు లజ్ఞాతవాసము చేయునాఁడు గడువు సంపూర్ణ మగునాటికి విరటునిపట్టణమందు ప్రచ్ఛన్నవేషములనుంట గౌరవు లెఱింగి గవపురీరక్షకుల నెఱుంగక విరటునిగోవులఁ బట్ట సేనానివహంబులతో జని వానిని గొంపోవుచుండ బృహన్నలవేషమున నున్నయర్జునుఁ డుత్తరునితో జని గోగణంబుల మరలించినకథ నిందు కవి యుదహరించినాఁడు. ఒక్క బలవంతుఁ డెంతకార్యమైన సాధింపఁగలఁడు. బలసంపన్నుఁ డైన యర్జు నుఁడు గోగణంబులఁ బట్టిన కౌరవసేనా నివహంబుల బెగ్గడిల్లఁజేసి మర లింపఁజేసెను.

ఉ. కట్టడయైనయట్టి నిజకర్మము చుట్టుచు వచ్చి యేగతిం
బెట్టునొ పెట్టినట్లనుభవింపక తీఱదు కాళ్ళమీఁదుగాఁ
గిట్టక ప్రేలుఁడించుఁ దలక్రిందుగఁ గట్టిరె యెవ్వరైన నా
చెట్టున గబ్బిలంబులకుఁ జేసినకర్మముగాక భాస్కరా.

టీ. కట్టడ=విధికృతము, నిజకర్మము=అయిన తనకర్మము, చుట్టుచున్=ఆవరించుచు, వచ్చి, ఏగతిన్=ఏమార్గమున, పెట్టునో=ఉంచునో, పెట్టినట్లు=(ఆ) యుంచినమార్గమును, అనుభవింపక తీఱదు=పొందక తప్పదు, ఆచెట్టున, గబ్బిలములకు=తలక్రిందుపక్షులకు, చేసినకర్మముగాక=పొందిన కర్మముగాక, ఎవ్వరైన, కిట్టక=విరోధమున, కాళ్ళమీఁదుగా=కాళ్ల పైకి, తలక్రిందుగన్=తలక్రిందికి, వ్రేలుఁడించు=వ్రేలాడు మని, కట్టిరె=బంధించిరా.

తా. గబ్బిలములను తలక్రిందుగా వ్రేలాడు మని యెవ్వరు శాసించి పెట్టి యుండలేదు కదా. వాని పూర్వకర్మమున నట్లున్నది, అట్లే విధికృత మైన కర్మము ననుభవింపక తీఱదు.

ఉ. కట్టడ దప్పి తాము చెడుకార్యముఁ జేయుచునుండిరేని దోఁ
బుట్టినవారలైన విడిపోవుట కార్యము [illegible]

దొట్టినరావణాసురునితో నెడఁబాసి విభీషణాఖ్యుఁ డా
పట్టునరాముఁ జేరి చిరపట్టము గట్టుకొనండె భాస్కరా.

టీ. కట్టడ=ధర్మము, (లక్షణావృత్తి) తప్పి=వదలి, తాము= జనులు) తాము, చెడుకార్యము=చెడ్డపని, చేయుచు, ఉండిరేని=ఉన్నయెడల, తోఁ బుట్టినవారలైన=సహోదరులైనను, విడిపోవుట=వదలిచనుట, కార్యము= మంచిపని, దౌర్మదాంధ్యమున్=మదమువలని గ్రుడ్డితనమును, తొట్టిన రావణాసురునితోన్=వ్యాపించిన (అతిశయించిన) రావణునితో, విభీషణాఖ్యుఁడు= విభీషణుఁ డను పేరుగల రావణునితమ్ముఁడు, ఆపట్టునన్=ఆసమయమందు (అనఁగా సీతను చెఱబెట్టి విడువనున్నతరిని) ఎడబాసి (రావణుని) విడిచి, రాము= శ్రీరాముని, చేరి=సమీపించి, దరిఁజేరి, చిరపట్టము= శాశ్వతమైన లంకాధిపత్యము, కట్టుకొనండె= సంపాదింపఁడా,

తా. ధర్మము వీడి దుష్టులపరుఁ డైనవాఁడు సోదరుఁ డైనను విడువనగు. విభీషణుఁడు దుర్మార్గుఁ డైన రావణుని విడిచి సుఖపడలేదా ?

ఉ. కట్టడ లేనికాలమునఁ గాదు శుభం బొరు లెంతవారు చే
పట్టిననైన మర్త్యునకు భాగ్యము రా దనుటెల్లఁ గల్ల కా
దెట్టని పల్కినన్ దశరథేశ వసిష్ఠులు రామమూర్తికిన్
బట్టము గట్టఁగోరి రది పాయక చేకుఱె నోటు భాస్కరా.

టీ. మర్త్యునకున్=మానవునకు, కట్టడ=నియమము, లేనికాలమునన్= లేనివేళ, శుభంబు=మంగళము, కాదు, ఒరులు=ఇతరులు, ఎంతవారు=ఎంత (గొప్ప)వారు, చేపట్టిననైన=చేపట్టినను, భాగ్యము=సంపద, రాదు, అను టెల్ల=చెప్పుటంతయు, కల్లకాదు=అబద్ధముకాదు, ఎట్టని=ఏవిధమని, పల్కినన్=అడిగిన, దశరథేశ వసిష్ఠులు=దశరథుఁడును వసిష్ఠుఁడును, రామమూర్తికిన్=శ్రీరామునకు, పట్టముగట్టు=పట్టాభిషేకముఁజేయ, కోరిరి=తలఁ

చిరి, అది=ఆయభిషేకము, ఓటు=చెడుట, పాయగ=తప్పక, చేకురెన్=కలిగెను.

తా. విధికృతము కానిదినమున మానవుఁ డెంత ప్రయత్నించినను దశరథ వసిష్ఠులు తలఁచిన పట్టాభిషేకము శ్రీరామచంద్రునకు జరుగనియట్లు సఫలముకాక విఘ్నమగును.

ఉ. కానక చేరఁ బోల దతికర్ముఁడు నమ్మిక లెన్ని చేసినన్
దా నది నమ్మి వానికడ దాయఁగఁ బోయిన హానివచ్చు న
చ్చో నది యెట్లనం గొఱఁకు చూపుచు నొడ్డినబోను మేలుగాఁ
బోనని కాన కాసపడి పోవుచుఁగూలదె కొక్కు భాస్కరా

టీ. భాస్కరా! అతికర్ముఁడు=పాపాత్ముఁడు, ఎన్ని నమ్మికలు=ఎన్ని ప్రేముడిపనులు, చేసినన్=కావించినను, కానక=తెలిసికొనక, చేరఁబోలదు=దరికిఁ బోఁరాదు, పోయినన్=వెళ్లినచో, అచ్చో=ఆ పాపి దాపున, హాని=కీడు, వచ్చు, అదియెట్లనన్=అదియేలాగవ, కొక్కు=ఎలుక, కొఱఁకు, ఆహారము, చూపుచు, ఒడ్డినబోను=పన్నినబోనును, మేలుగాన్=(తనకు) క్షేమకర మని, ఆసపడి=కోరి, బోనని=(తన్ను) చంపు యంత్ర మని, కానక=తెలిసికొనక, కూలదె=చావదా,

తా. పాపాత్ముఁ డెన్ని బాస లాడినను వానిదరికిచేరుట నాశమునకు కారణము. బోనులోనున్న యాహారమును గాంచి యందుఁ జిక్కి కొక్కు చచ్చుట మనము చూచు చుండలేదా. అట్లే యని యెఱుంగ నగు.

ఉ. కానిప్రయోజనంబు సమకట్టదు తా భువి నెంతవిద్యవాఁ
డైనను దొడ్డరాజుకొడు కైన నదెట్లు మహేశుపట్టి వి
ద్యానిధి సర్వవిద్యలకుఁ దానె గురుండు వినాయకుండు దా
నేనుఁగురీతి నుండియు నదేమిటి కాఁడుపెండ్లి భాస్కరా

టీ. భాస్కరా! తాన్=తాను, ఎంతవిద్యవాఁడు=ఎంత చదువు నేర్చినవాఁడు, ఐనను, దొడ్డగాఁడు=గొప్పరాజు, కొడుకైనను, భువిన్=భూమియందు, కానిప్రయోజనంబు=అనుకూలముకాని కార్యము, సమకట్టదు=చేకూరదు, ఎట్లనన్, మహేశుపట్టి=శంభుని కుమారుఁడు, విద్యానిధి=చదువుల కునికిపట్టు, సర్వవిద్యలకు=అన్నికళలకు, తానె గురుఁడు=ఉపదేశించువాఁడు, వినాయకుండు=అయిన విఘ్నేశ్వరుఁడు. తాన్=తాను, ఏనుఁగురీతి నుండియు=ఏనుఁగువలె నుండియు, (అనఁగా ఏనుఁగుమొగము గలవాఁడనియు, ఏనుఁగువలె బలము గలవాఁడనియు) పెండ్లి=పరిణయము, ఏమిటికి=ఎందునకు, ఆడఁడు=చేసికొనఁడు.

తా. దైవ మనుకూలింపనిమానవుఁ డెన్నండు సాధింపనేరఁడు, మహేశుని తనయుఁడు గొప్ప విద్వాంసుఁడు సకల విద్యా దక్షుఁడు సకల కళా గురువు నైనను వివాహ మాడగలిగెనా లేదు.

ఉ. కామితవస్తుసంపదలు గల్గుఫలం బొరు లాసపడ్డచో
నేమియుఁ బెట్టఁడేని సిరి నేటికి నిష్ఫల మున్నఁ బోయినం
బ్రామికపడ్డ లోకులకుఁ బండఁగ నే మది యెండిపోవఁగా
నేమిఫలంబు చేఁదు విడ దెన్నఁటికైన ముసిండి భాస్కరా.

భాస్కరా! కామిత వస్తుసంపదలు=కోరినవస్తువులు. కల్గుఫలంబు=కలిగియున్న ఫలితము, ఒరులు=ఇతరులు, ఆసపడ్డచోన్=అపేక్షించి నపుడు, ఏమియున్=ఇంచుకైనను, పెట్టఁడేని=ఇయ్యని యెడల, సిరి=సంపద, ఏటికిన్=ఎందుకు, ఉన్నన్=ఉండినను, పోయినన్=లేకుండినను, నిష్ఫలము=వ్యర్థము, ముషిండి=ముష్టిచెట్టు, ఎన్నఁటికయినన్=ఎప్పటికయినను, చేఁదు=విసము, విడదు=వదలదు, అది=ఆముషిణి, పండఁగనేమి=పండిననేమి ఎండిపోవఁగానేమి=ఎండిననేమి, ప్రామికపడ్డ లోకులకు=ఆస పడినవారికి, ఏమిఫలంబు=ఏమిలాభము.

తా. ముసిఁడి పండినను నిండినను నొక్కటే. లోభియగువానికి భాగ్యముండినను లేకుండినను నొక్కటే యగును. అగ్గలము వెట్టక తాను తినక యున్నాఁ డున్నను నశించినను సమానమే యగును,

ఉ. కారణ మైనకర్మములు గాక తొలంగ వెన్నిగొందులం
దూరిన నెంతవారలకుఁ దొల్లి పరీక్షితు శాపభీతుఁడై
వారిధి నొప్పు నప్పురిని పదిలంబుగ దాఁగి యుండినం
గ్రూరభుజంగదంతహతిఁ గూలఁడె లోకు లెఱుంగ భాస్కరా.

టీ. భాస్కరా! ఎన్నిగొందులన్ = ఎన్నిసందులను, దూరినన్ = చొచ్చినను, ఎంతవారలకున్ = ఎంత [illegible], [illegible] కర్మములు, కారణములైన కర్మములు, తొలఁగవు = [illegible], తొల్లి = మును పు, పరీక్షితు = పరీక్షిత్తను రాజు, శాపభీతుఁడై = ముని శాపమున భయముఁ జెందినవాఁడై, వారిధిన్ = సముద్రమున, ఒప్పునప్పురిని = ఒప్పు మేడమీఁద, పదిలంబుగన్ = నిశ్చయముగ, దాఁగియుండినన్ = దాఁగి యుండినను, క్రూర = భయంకరమైన, భుజంగదంత = పాముకోఱలయొక్క, హతిన్ = కాటు చేత, లోకులు = ప్రజలు, ఎఱుంగన్ = తెలిసికొనునట్లు, కూలఁడె = నాశము పొందఁడా, అనఁగా చచ్చెనని భావము

తా. [illegible] పరీక్షిత్తు సముద్రమునందలి మేడ మీఁద దాఁగియున్నను పాముకాటువలన [illegible] పూర్వకర్మము ననుభవింపవలయును కదా. ఎన్నిసందుల దాఁగినను మానవుఁ డనుభవించి తీరును.

చ. కులమున నక్కడక్కడ నకారణధార్మికుఁ డొక్కఁ డొక్కఁడే
కలిగెడుఁగాక యందఱును గల్గఁగ నేరరు చెట్టుచెట్టునన్
గలుగఁగ నేర్చునే గడుగుఁ [illegible]మలు చూడఁగ నాడనాఁడ నిం
పలరఁగ నొక్కటొక్కటి నయంబునఁ జెక్కుఁగాక భా.

టీ. భాస్కరా! కులమున=వంశమున, అక్కడక్కడ=ఆయాదశలందు, అకుంఠితధార్మికుఁడు=మిక్కిలి ధర్మబుద్ధికలవాఁడు, ఒక్కఁడొక్కఁడె=ఒక్కొక్కఁడె, కలిగెడుఁగాక=పుట్టుఁగాక, పెందలుచు=మిక్కిలివిస్తారము, కల్గనేరరు=పుట్టనేరరు, చెట్టుచెట్టునన్=ప్రతిచెట్టునందు, గొడుగుకామలు=గొడుగు (నకుపకరించు) కఱ్ఱలు, కలుగఁగనేర్చునే=ఉండునా, (ఉండవని) చూడఁగ=ఆలోచింపఁగా, అడనాడ- అక్కడక్కడ, ఇంపలరఁగ=ముచ్చటతీరఁగ, ఒక్కటొక్కటి=ఒక్కొక్కటి, నయంబునన్=నియమమున్, చేకుఱుఁగాక=దొరకుఁగాక.

తా. ప్రతిచెట్టున గొడుగుకామలు దొరకనట్లు ప్రతివంశమునఁ బ్రతి పురుషుఁడు ధర్మాత్ముఁడు కానేఁడు.

ఉ. కూర్మిమనస్కులౌ పతులఁ గొల్చి వసించిన మంచివారికిన్
వారిగుణంబెపట్టి చెడువర్తనవారలు మాధురీజలో
దారలు గౌతమీముఖమహానదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁ జెందవే మొదలి కట్టడ లన్నియుఁ దప్పి భా.

టీ. భాస్కరా! క్రూరమనస్కులు=దుర్మార్గులు, ఔ పతులన్=అయినప్రభువుల, కొల్చి, వసించిన మంచివారికిన్=కొలువున్న సజ్జనులకు, వారిగుణంబె=ఆప్రభువులగుణమె, (అనగా యథారాజా తథాప్రజా యను న్యాయమున) పట్టి=పట్టుపడి, చెడువర్తన వారలు=చెడ్డగుణము లబ్బును, మాధురీజల+ఉదారలు=తియ్యనినీటిచేత ప్రసిద్ధిచెందిన, గౌతమీముఖ మహానదులు=గౌతమి మున్నగు గొప్పనదులు, అంబుధిన్=సముద్రమును, కూడినంతనే=కలిసినమాత్రమున, క్షారము=ఉప్పును, మొదటికట్టడలు=తొల్లిటి గుణములు, అన్నియు తప్పి=అన్నింటిని వదలి, చెందవె=పొందవా.

తా. గౌతమీమున్నగు తియ్యనీట నదులన్నియు సముద్రమున గలసి యుప్ప

నై తమతొల్లిటిగుణమ్మును వీడినట్లు దుష్టుడగు రాజును గొల్చువారు తమ తొల్లిటి మంచిగుణములు వీడి దుష్టగుణములె కలవా రగుదురు.

ఉ. గిట్టుట కేడఁ గట్టడ లిఖించిన నచ్చటఁగాని యొండుచోఁ
బుట్టదు చావు జానువుల పుర్కల నూడిచి కాశిఁ జావఁగా
గ్గట్టిన శూద్రికుఁ భ్రమలఁ గప్పుచుఁ దద్విధి గుబ్బమాచు నా
పట్టునఁ గొంచు మఱ్ఱికడఁ బ్రాణముతీసెఁగదయ్య భా.

టీ. గిట్టుటకు=చచ్చుటకు, ఏడ=ఎక్కడ, కట్టడ=నియమము, లిఖించిన=వ్రాసిన, అచ్చటగాని=అస్థలమునగాని, ఒండుచో=మఱియొకచోట, చావు=మరణము, పుట్టదు=కలుగదు, కాశిఁ=వారణాశియందు, చావఁ=చచ్చుటకు, జానువులపుర్కలఁ=మోకాలి చిప్పలను, ఊడిచి=తీసి, కాల్గట్టిన శూద్రికుఁ=నిల్కడగన్న శూద్రికమహారాజును, విధి=దైవము, గుబ్బమై, భ్రమలగప్పుచు=ఆశలలో పడద్రోయుచు, ఆపట్టునఁ=ఆసమయముననే, కొంచు=తీసికొనుచు, మఱ్ఱికడ, ప్రాణముతీసె=వానిప్రాణములను తీసెను.

తా. కాశిలో జావనిశ్చయించి మోకాలిచిప్పల దీసి నిల్కడ గన్న శూద్రకు డొక మఱ్ఱిక్రింద జచ్చెను. కావున నెచ్చటలిఖించె నచ్చట చచ్చుట తప్పదు.

చ. ఘనబలసత్త్వ మచ్చుపడఁ గల్గినవానిక హాని లేనిచోఁ
దనదగు సత్త్వమే చెఱుచు: దన్ను న దెట్లన నీరు మిక్కిలిం
గనుక వసించినం జెఱువుగట్టుకు సత్త్వము చాలకున్నచోఁ
గనుమలు పెట్టి నట్టనడిగండి తెగంబడ కున్నె భా.

టీ. ఘనబలసత్త్వము=గొప్పబలాధికము, అచ్చుపడ=వ్యక్తమై, కల్గిన వానికి=ఉన్నవానికి, హాని=(ఇతరులవలని) నష్టము, లేనిచో=లేకున్న యెడల, తనదగు సత్త్వమే=తనబలమే, తన్ను, చెఱుచు=పాడుచేయును, అ

దెట్లన=అది యేవిధమనఁ గా, నీరు, మిక్కిలింగనుక=మిక్కిలి యగు నట్లు, వసియించిన=ఉన్నయెడల, చెలువుగట్టుకు, సత్త్వము=బలము, చాలకున్నచో=చాలని యెడల, కనుమలు=సందులు పెట్టి, నట్టనడిగండి=మధ్యను సందు, తెగఁబడకున్నె=తెగి పడకపోవునా, అనగా గండిపడు నని భావము.

చ. ఘనుఁడగునట్టివాఁడు నిజకార్యసముద్ధరణార్థమై మహిం
బనివడి యల్పమానవుని బ్రార్థనసేయుట తప్పుగాదుగా
అనఘతఁ గృష్ణజన్మమున నావసుదేవుఁడు మీఁదబెత్తుగాఁ
గనుగొని గాలిగాని కడకాళ్ళకు మ్రొక్కఁడె నాఁడు భా.

టీ. ఘనుఁడు=గొప్పవాఁడు, నిజ=తనదైన, కార్య=పని, సముద్ధరణార్థము=నెఱవేర్చుకొను నిమిత్తము, మహిన్=భూమియందు, పనివడి=యత్నించి, అల్పమానవుని=తనకన్న తక్కువవాని, ప్రార్థనసేయుట=కొలుచుట, తప్పుగాదు, అనఘత=గొప్పబుద్ధితో, ఆవసుదేవుఁడు, కృష్ణజన్మమునన్=కృష్ణుఁడు పుట్టిన సమయమున, మీఁద బెత్తుగా=శిరోభూషణముగా కనుగొని=ఎంచి, నాడు=(వేపల్లెకుఁ గొనిపోవు) సమయమందు, గాలిగాని కడకాళ్ళకు=(త్రోవలో మేయుచు నడచుటకు సిద్ధముగా నున్నప్రదేశవ వలదని, గాడిదకాళ్ళకు, మ్రొక్కఁడె=నమస్కరింపఁడా. తాత్పర్యము సుగమము.

చ. ఘనుఁ డొకవేళఁ గీడ్పడినఁ గ్రమ్మఱ నాతనిలేమి వాపఁగాఁ
గనుఁగొన నొక్క సత్ప్రభువుగాక నరాధములోప రెండఱుం
బెనుజెఱు వెండినట్టితఱిఁ బెల్లున మేఘుఁడుగాక నీటిలోఁ
దనుపఁ దుషారముల్ శతశతంబులు చాలునటయ్య భా.

టీ. ఘనుఁడు=గొప్పవాఁడు, ఒకవేళ=ఒకానొకసమయమున, కీడ్పడిన=ఆపదఁజెందినను, క్రమ్మఱ=తిరిగి, ఆతనిలేమి=అతనిదరిద్రము, వాపఁ

గాఁ బోఁగొట్టుటకు, కనుగొనఁ= ఆలోచింపఁగా, ఒక్క సత్ప్రభువు గాక= ఒక్క మంచిరాజు గాక, నరాధములు= నీచులైన మానవులు, ఎందఱైన= ఎందఱయినను, ఓపరు= చాలరు, పెనుచెఱువు= పెద్దకొలను, ఎండినట్టితఱి= ఎండిన సమయమున, నీటితో దనుప= నీటితో నింపుటకు, మేఘుఁడు గాక= వర్షమును కురియించు ఘనాఘనము తప్ప, తుషారముల్ శతశతంబులు= వందల కొలది తుంపురులు, చాలునటయ్య= సరిపడునా.

తా. ఎండిన చెఱువును మహావర్షము నింపునట్లు, తుంపురులు నిండింప జాలవు. దరిద్రుఁడైన గొప్పవానిని మంచిరాజు తృప్తిపరుప సమర్థుఁడు గాని నీచమానవులు వానిదరిద్రమును బాపఁజాలరు.

ఉ. చంద్రకళావతంసుకృప చాలనినాఁడు మహాత్ముఁడైనఁ దా
సాంద్రవిభూతిఁ బాసి యొకజాతివిహీనునిఁ గొల్చియుంట యో
గీంద్రనుతాంఘ్రిపద్మ యతిహీనత నొందుటకాదుగా హరి
శ్చంద్రుఁడు వీరబాహుని నిజంబుగఁ గొల్వఁడె నాఁడు భా.

టీ. చంద్రకళావతంసు కృప= చంద్రుని అలంకారముగా ధరించిన శివునియొక్క దయ, చాలనినాఁడు= లేనినాఁడు, యోగీంద్ర= మునిశ్రేష్ఠుల చేత, నుత= పొగడఁబడు, అంఘ్రిపద్మ= పాదపద్మములుగల, మహాత్ముఁడైన= మహిమ గలవాఁడైనను, తాన్= తాను, సాంద్రవిభూతి= మిక్కిలి యైశ్వర్యము, బాసి= వదలి, ఒకజాతివిహీనుని= ఒక కులముతక్కువవానిని, కొల్చియుంట= సేవించుట, అతిహీనతనొందుట= మిక్కిలి తక్కువయగుట, కాదు, నాఁడు= పూర్వము, హరిశ్చంద్రుఁడు= (విశ్వామిత్రుని శాపహతి జెందిన) హరిశ్చంద్ర మహారాజు, (కాశికాపురిని) వీరబాహుని= వీరబాహుఁడను మాలని, నిజంబుగఁ గొల్వఁడె= నిశ్చయముగ సేవింపలేదా.

తా. దైవకృపలేనినాఁడు మహాత్ముఁడైనను నీచుని సేవించుట తప్పుగాదు హరిశ్చంద్రుఁడు తొల్లి వీరబాహుని సేవింపలేదా,

ఉ. చక్కఁదలంపఁగా విధివశంబున నల్పునిచేతనైనఁ దాఁ
జిక్కి యవస్థలంబొరలుఁ జెప్పఁగరాని మహాబలాఢ్యుఁడున్
మిక్కిలి సత్త్వసంపదల మీఱినగంధగజంబు మావటీఁ
డెక్కి యదల్చి కొట్టి కుదియించిన నుండదె యోర్చి భా.

టీ. చక్కఁదలంపఁగా=బాగుగా ఆలోచింపఁగా, విధివశంబున= దైవవశముచేత, చెప్పఁగరాని మహా బలాఢ్యుఁడున్=నిర్ణయించుటకు వీలు లేనంత బలముకలవాఁడు, అల్పునిచేతనైనన్=నీచునిచేతనే, తాన్=తాను, చిక్కి=లోఁబడి, అవస్థలంబొగలు=చిక్కులుపడును, మిక్కిలి సత్త్వసంపదల=అతిశయమయిన బలముచేత, మీఱిన గంధగజంబు=అతిక్రమించిన మదపుటేనుఁగు,మావటీఁడు=ఏనుఁగులఁ దోలువాఁడు ఎక్కి=తనపైనెక్కి, అదల్చి=బెదరించి, కొట్టి=మోది, కుదియించిన=క్రుంగఁజేసిన, ఓర్చి=సహించి, ఉండదె=ఉండదా.

తా. బలసంపన్నుఁడైనవాఁడు విధివశంబున నీచునిచేఁ జిక్కి చిక్కులం బడును. మదపుటేనుఁగు మావటీనిచే త్రిప్పలంబడి యోర్చియుండుట లేదా

చ. చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం
బదనుగ మంచికూర నలపాకము చేసిన నైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచి పుట్టఁగ నేర్చునటయ్య భా.

టీ. చదువు + అది=విద్య, ఎంతకల్గినన్=ఎంతయున్నను, రసజ్ఞత= రసమును గ్రహించుశక్తి (అనగా స్థాయి మున్నగుభావములను పదముల మాధుర్యమును) గ్రహించుశక్తి, ఇంచుకచాలకున్నచో=కొంచెము లేకున్నను, ఆ చదువు=ఆవిద్య, నిరర్థకము=వ్యర్థము, ఎచ్చట=ఎచ్చోటనైనను, గుణసంయు

తులు, మంచిగుణములతో గూడుకొన్నవారు, ఎవ్వరు= ఎవ్వరును, మెచ్చరు= మెచ్చికొనరు, పదనుగ= సరిపడునట్లు, మంచికూర, నలపాకము చేసిననైన= నలుఁడువండినట్లు వండినను, అందు= ఆవంటకమునందు, ఇంపాదవెడి=రుచి నిచ్చెడు, ఉప్పు= లవణము లేక, రుచిపుట్టఁగ నేర్చునె= చవిగలుగ నేర్చునా.

తా. కూర మిక్కిలినేర్పుతో నలపాక మట్లు చేసినను లవణము లేనిదె రుచి గలుగనట్లు చదువు లెన్ని చదివినను సంస్కృత లేకున్న వ్యర్థమగును.

ఉ. చాలఁ బవిత్రవంశమున సంజనితుండగునేని యెట్టి దు
శ్శీలునినైనఁ దత్కులవిశేషముచే నొకపుణ్యుఁ డెంతయుం
దాలిమి నుద్ధరించును సుధానిధిఁ బుట్టఁగఁగాదె శంభుఁడా
హాలహలానలంబు గళమందు ధరించుట పూని భా.

టీ. చాలపవిత్రవంశమున= మిక్కిలిమంచికులమున, సంజనితుండు= పుట్టినవాఁడు, అగునేని= అయినను, ఎట్టిదుశ్శీలునినైన= ఎంతదుర్మార్గునైనను, తత్కులవిశేషముచే= వాఁడు జనించిన వంశమర్యాదనుబట్టి, ఒకపుణ్యుఁడు= ఒకపుణ్యాత్ముఁడు, ఎంతయుందాలిమి= మిక్కిలియోర్పుతో, ఉద్ధరించును= రక్షించును, సుధానిధిఁ= పాలసముద్రమున, పుట్టఁగఁగాదె= పుట్టుటచేగదా, శంభుఁడు- శివుఁడు, ఆహాలహాలానలంబు= (పాల సముద్రములో పుట్టిన) హాలాహాల మనునగ్ని, పూని= యత్నించి, గళమందు= కంఠమందు, ధరించుట= తాల్చుట.

తా. గొప్పవంశమున జనించినంతమాత్రమున దుర్మార్గునైనను వంశమర్యాదనుబట్టి మంచివా రాదరింతురు. పాలసముద్రమున బుట్టినమాత్రమున హాలాహాలమును శివుఁడు తనకంఠమున ధరింపలేదా.

ఉ. చేరి బలాధికుం డెఱిఁగి చెప్పిన కార్యము చేయకుండినన్
బారము ముట్టలేఁ డొకనెపంబునఁ దాఁజెడు నెట్టిధన్యుఁడున్

బోరక పాండుపుత్రులకు భూస్థలిభాగము పెట్టుమన్న కం
సారిని గాకుచేసి చెడఁ డాయెనె కౌరవభర్త భా.

టీ. చేరి=సమీపించి, బలాధికుఁడు=బలముగలవాఁడు, ఎఱిఁగి=(రాఁబోవునది) తెలిసి, చెప్పినకార్యము=చెప్పినపని, చేయకుండినన్=చేయకపోయినయెడ, ఎట్టిధన్యుఁడు=ఎంతగొప్పవాఁడును, పారము=కొన (తుద), ముట్టలేఁడు=పొందలేఁడు, ఒకనెపంబున=ఒకకారణమున, తాన్=తాను, చెడు=చెడుపోవును, పోరిక=యుద్ధముసేయక, పాండుపుత్రులకు=పాండురాజుకొడుకులకు, భూస్థలి=భూప్రదేశము, భాగముపెట్టుము=పంచియిమ్ము, అన్న.అనఁగా, కంసారిని=కృష్ణుని, కాకుసేసి=నిందించి, కౌరవభర్త=కురురాజు (దుర్యోధనుఁడు), చెడఁడాయెనె=చెడిపోవలేదా.

తా. బలవంతుఁడైనవాఁడు వల దన్నపని చేసినప్పుడు దానినష్టము ననుభవింపక తీఱదు. తొల్లి శ్రీకృష్ణుఁడు పాండుపుత్రులకు భాగ మిమ్మన వినక దుర్యోధనుఁడు చెడిపోవలేదా.

ఉ. చేసినదుష్టచేష్ట సది చెప్పక నేర్పునఁ గప్పిపుచ్చి తా
మూసినయంతటన్ బయలు ముట్టక యుండ ద దెట్లురాగిపైఁ
బూసినబంగరుం జెదరిపోవఁ గడంగిన నాఁడునాఁటికిన్
దాసినరాగి గానఁబడదా జనులెల్ల నెఱుంగ భా.

టీ. చేసినదుష్టచేష్ట=కావించినపాడుపని, అది, చెప్పక=తెలియనియ్యక, నేర్పున=నేర్పుతో, కప్పిపుచ్చి=దాఁచి, తాన్=తాను, మూసినయంతటన్=మాటువెట్టినప్పటికిని, బయలు=వెల్లడి, ముట్టకయుండదు=కాకుండదు, అదెట్లు=అదియేవిధము, రాగిపై=రాగిమీఁద, పూసినబంగరు=అంటిన బంగారుపూఁత, చెదిరిపోవ=చెడిపోవుటకు, కడంగిన=మొదలుపెట్టిన, నాఁడునాఁటికి=నానాఁటికి (క్రమక్రమముగా), దాసినరాగి=లోపలనున్నరాగి,

జను లెల్ల=మానవులందఱు, ఎఱుంగ=తెలిసికొనునట్లు, కానబడదా=కనబడదా.

తా. మానవుఁడు తాఁ జేసినదుష్టచేష్ట గప్పిపుచ్చినను కాలక్రమమున బయటబడక మానదు. రాగిమీఁద బూసినబంగారునీరు క్రమక్రమముగ కరగిపోవ లోనిరాగి బయలుపడ కుండునా.

చ. తగిలి మదంబుచే నెదిరిఁ దన్ను నెఱుంగక దొడ్డవానితోఁ
బగఁ గొని పోరు టెల్ల నతిపామరుఁడై చెడుటం తెకాక తా
సెగడి జయింపనేరఁ డదినిక్కము తప్పదు ధాత్రిలోపలన్
దెగి యొకకొండతోఁ దగరుఢీకొని తాఁకిననేమి భాస్కరా.

టీ. దొడ్డవానితో=గొప్పవానితో, తగిలి=వెన్నంటి, మదంబుచే=పొగరుచే ఎదిరి=శత్రువును, తన్ను, ఎఱుంగక=తెలిసికొనలేక, పగగొని=విరోధముగొని, పోరుటెల్ల=జగడమాడుట, అతిపామరుఁడై=మిక్కిలి తెలివిమాలినవాఁడై, చెడుట=చెడిపోవుట, ఇంతెకాక, తాన్=తాను, సెగడి=ప్రబలి, జయింపనేరఁడు=గెలువఁజాలఁడు, అదినిక్కము=అదినిజము, తప్పదు, ధాత్రిలోపలన్=భూమియందు, తగరు=పొట్టేలు, తెగి=సాహసమున, ఢీకొని=ఎదిరించి, ఒక కొండతో=ఒక పర్వతముతో, తాఁకిననేమి=పోరాడిననేమి (లాభము)

తా. ఒకకొండతో నెదిరించి పోరాడిన పొట్టేలు తలబ్రద్దలై చచ్చునట్లు బలవంతునితో గలహించు నీచమానవుఁడు చెడు నని భావము.

చ. తడవఁగ రాదు దుష్టగుణుతత్త్వ మెఱుంగక యెవ్వరైన నా
చెడుగుణ మిట్లు వల్వ దని చెప్పినఁ గ్రక్కునఁ గోపచిత్తుఁడై
కడుఁ దెగఁ జూచుఁ గా మఱుఁగఁ గాఁగిన తైలము నీటిబొట్టుపై
బడుతఱి నాత్మ నింబెగసి భగ్గున మండక యున్నె భాస్కరా.

టీ. దుష్టగుణయుక్తత్వము=చెడుగుణము కలవానిస్వభావము, ఎఱుంగక=తెలిసికొనలేక, తడవఁగరాదు=కదపకూడదు, ఎవ్వరైన, ఆచెడుగుణము=ఆదుష్టస్వభావము, ఇట్లువల్వదని=ఈవిధముగ నుండఁ దగ దని, చెప్పిన, గ్రక్కున=తోడనె, కోపచిత్తుఁడై=కోపముకలవాఁడై, కడు, తెగ, చూచు=మిక్కిలి, బాధించుటకు, చూచును, మఱుఁగ=ఉడుకుగా, కాఁగినతైలము=కాఁచినసూనె, నీటిబొట్టు=నీటిచుక్క, పైఁబడునెడ=మీఁదపడగానె, ఆక్షణంబె=ఆవెంటనె, భగ్గనమండకయున్నె=తీవ్రముగా మండకుండునా, (భగ్గన, అనుశబ్దము మంటకనుకరణము).

తా. సలసలకాగినసూనెలో నీటిబొట్టు పడినతోడనే భగ్గనమండు నట్లు చెడుగుణములు కలవాఁడు తెలియక సమీపించి నీతులబోధించువానిని కోపచిత్తుఁడై బాధించునని తాత్పర్యము.

చ. తనకు ఫలంబు లే దని యెదం దలపోయఁడు కీర్తి గోరునా
ఘనగుణశాలి లోకహితకార్యము మిక్కిలి భారమైన మే
లనుకొనిపూను, శేషుఁడు సహస్రముఖంబుల గాలిఁ గ్రోలి తా
ననిశము మోవఁడే మఱి మహాభర మైనధరిత్రి భా॥ 48.

టీ. కీర్తి=యశస్సు, కోరు, ఆఘనగుణశాలి=ఆగొప్పగుణములు గలవాఁడు, తనకు, ఫలంబు=లాభము, లేదని, ఎదం=మనమున, తలపోయఁడు=ఎంచఁడు, లోకహితకార్యము=లోకమునకు మే లగుపని, మిక్కిలిభారము+ఐన=మిగుల బరువైనను, మేలు=మంచిది, అనుకొని=అనితలఁచి, పూను=యత్నించును, శేషుఁడు=ఆదిశేషువు, సహస్రముఖంబుల=వేయి మొగముల చేత, గాలి, క్రోలి=తిని, తాన=తాను, అనిశము=ఎల్లపుడు, భూమిని=భూదేవిని, మోవఁడే=ధరింపఁడా.

తా. కీర్తికాముఁ డైనపురుషుఁడు తనకు లాభము లేక భారముగా నున్నను లోకహిత మాచరించుటకు శ్రమపడును. తొల్లి శేషుఁడు లోకహి

తాగ్రము భూదేవిని ధరింపలేఁడా, (శేషుఁడు కశ్యపప్రజాపతికి వినతవలన గలిగినపుత్రులలో నగ్రజుఁడు. నాగకులమున శ్రేష్ఠుఁడు. ఇతఁడు తనతల్లి యైనకద్రువ సవతితల్లి యైనవినతకు గావించునపచారము సహింపఁజాలక బదరికాశ్రమము, గోకర్ణము, గంధమాదనము, మున్నగుదివ్యక్షేత్రములకు జని తప మాచరించి తనసత్యనిష్ఠచే బ్రహ్మదేవుని ప్రసన్నుని జేసికొని, వరములు వడసి, భూమిని ధరించుశక్తి వడసి, గరుడునితో సఖ్యము వడసి, భూమిని దనసహస్రఫణంబులఁ దాలిచి, యీశ్వరవరప్రసాదమున మహావిష్ణువునకుఁ బాను పై యుండెను. మఱియు నీశేషుఁడు భృగుమహర్షి శాపము వలన వసుదేవునకు రోహిణియందు బలరాముఁడను నామమున నవతరించెను. తొలుత దేవకిగర్భమునఁ జేరినయోగమాయ సంకర్షింపఁగా రోహిణిగర్భమునఁ జేరి పిమ్మట బలభద్రుఁడై యవతరించెను. కావుననే బలభద్రునకు సంకర్షణుఁడను నామము కలదు, ఆదిశేషునికూర్చి విశేషాంశములు మఱికొన్ని కలవు కాని యవసరము లేకున్కి నిట వ్రాయలేదు.

చ. తనకు నదృష్టరేఖ విశదంబుగఁ గల్గినఁగాని లేనిచో
జనునకు నెయ్యెడం బరులసంపదవల్ల ఫలంబు లేదుగా
కనుఁగవ లెస్సగాఁ దెలివి గల్గినవారికిఁగాక గ్రుడ్డికిం
గనుపడు నెట్లు వెన్నెలలు గాయుఁగ నందొకరూపు భా॥

టీ. తనకు, అదృష్టరేఖ=భాగ్యరేఖ, విశదంబుగ=తెలియునట్లుగా, కల్గినఁగాని=ఉండినఁగాని, లేనిచో=లేకున్నయెడ, జనునకు=మానవునకు, ఎయ్యెడన్=ఎప్పుడును, పరులసంపదవల్ల=ఇతరుల భాగ్యమువలన, ఫలంబు=లాభము, లేదుగా=లేదుకదా, కనుఁగవ=రెండుకన్నులు, (కవ=రెండు) లెస్సగా=బాగుగా, తెలివి=వికాసము, కల్గినవారికిఁగాక=ఉన్నవారికిఁగాక, గ్రుడ్డికిన్=గ్రుడ్డివానికి, వెన్నెలలు=చంద్రకిరణములు, కాయు=ప్రకాశింప, ఒకరూపు=ఒక్క వస్తువును కనందు కానఁబడదు.

తా. గుడ్డివానికి వెన్నెలకాంతులు కనఁబడనట్లు భాగ్యరేఖ లేని వానికి పరులసంపదవలన ఫలము గానఁబడదు.

చ. తాలిమితోడుతం దగవు తప్పక నేర్పరి యొప్పు దప్పులం
బాలన సేయుఁగాక కట నుపాయవిహీనుఁడు సేయనేర్చునే
పాలును నీరు నేఱుపఱుపంగ మరాళ మెఱుంగుఁగాక మా
ర్జాల మెఱుంగ నేర్చునటె చారురసజ్ఞతఁ బూన భా॥ 50.

టీ. తాలిమితోడుతన్=ఓర్పుతో, తగవు=ధర్మము, తప్పక=వీడక, నేర్పరి=నేర్పుగలవాఁడు, ఒప్పు దప్పులం=మంచి చెడ్డలను, పాలనసేయుఁగాక=కనుగొనునుగాక, ఉపాయవిహీనుఁడు=నేర్పు లేనివాఁడు, సేయనేర్చునే=చేయుటకు సమర్థుఁడగునా, (కాఁడనుట) మరాళము=హంస, (అంచ) పాలును=క్షీరమును, నీరును=నీళ్ళను, ఏఱుపఱుపన్=వేరుసేయుట, ఎఱుంగుఁగాని=తెలిసికొనునుగాని, మార్జాలము=పిల్లి, చారు రసజ్ఞతఁబూనన్=మది మెచ్చు రసగ్రహణము చేయుట, (రసము=నీరు, జ్ఞత=తెలిసికొనుట) ఎఱుంగనేర్చునే=తెలిసికొనఁ జాలునా, (తెలియలే దని భావము)

తా. పాలలో కలిసిన నీటిని రాయంచ నేర్పుతో విడదీసినట్లు మార్జాలము పాలను గ్రోలుచున్నను నందు గలిసిననీరు వేరుసేయ జాలనట్లు ధర్మము నెఱింగిన నేర్పరి మంచిచెడ్డల నెఱింగినట్లు మూఢుఁ డెఱుఁగఁ జాలఁడు.

ఉ. తాలిమితోడఁ గూరిమిఁ గృతఘ్నున కెయ్యెడనుత్తమోత్తముల్
మేలొనరించినన్ గుణము మిక్కిలి కీడగుఁ బాముపిల్లకుం
బా లిడి పెంచినన్ విషము పాయఁగ నేర్చునె దానికోఱలం
జాలఁగ నంతకంత కొకచాయను హెచ్చునుగాక భా॥ 51.

టీ. తాలిమితోడుతన్=ఓర్పు తోడ, ఉత్తమ+ఉత్తముల్=మిక్కిలి

మంచివారు, తానిమిక=పేర్మిచేతను, కృతఘ్నునకు=చేసినమేలు మందు ఖానికి, ఎయ్యెడక=ఎప్పుడయినను, మేలు + ఒనరించిన=ఉపకృతి చేసిన, గుణము=ఫలితము, మిక్కిలికీడు + అగు=మిగుల హాని యగును, పాముపిల్లకు పాలు + ఇడి=పాలుపోసి, పెంచినక=వృద్ధియగునట్లు చేసినను, దాని కోఱలక=ఆపాముపిల్ల దంతములను, విషము=విసము, అంతకంతకు=క్రమముగ, చాలఁగక=మిక్కిలిగా, హెచ్చును=వృద్ధియగును.

తా. పామునకు పాలుపోసి పెంచినయెడ దినదినాభివృద్ధియైన దాని విషమువలన హాని సంభవించునట్లు విశ్వాసము లేనివానికి చేయుమేలు కీడుగ పరిణమించును.

చ. తెలియనికార్యమెల్లఁ గడ తేర్చుట కొక్క వివేకిఁ జేకొనన్
వలయునట్లైన దిద్దికొనవచ్చుఁ బ్రయోజనమాంద్య మేమియుం
గలుగదు ఫాలమందుఁ దిలకం బిడునప్పుడు చేత నద్దముం
గలిగినఁ జక్కఁజేసికొనుఁగాదె నరుం డది చూచి భాస్కరా॥ 52.

టీ. తెలియని కార్యమెల్ల=తెలియని పనినంతయు, కడ తేర్చుటకు=చేయుటకు, ఒక్క వివేకిన్=ఒక్క తెలివిగలవానిని, చేకొనన్ వలయును=తీసికొనవలయును, అట్లైన=అట్లయిన, దిద్దికొనవచ్చును=(తప్పులను) సవరించికొనవచ్చును, ప్రయోజన మాంద్యమేమియున్=అవసరమునకు ఆలస్యమేమియు నుండదు, ఫాలమందు=నుదుట, తిలకము=బొట్టు, ఇడునప్పుడు=ఉంచునపుడు, చేత + అద్దము=చేతియందు దర్పణము, కలిగిన=ఉన్న, నరుండు=మానవుఁడు, చక్కఁజేసికొనుఁగాదె=సవరించికొనును గదా.

తా. చేతిలో నద్దమున్నవాఁడు నుదుట బొట్టు వంకర లేకుండ దిద్దికొనఁ గలిగినట్లు తెలివి గలవానిని జేరఁదీసినవాఁడు, తనలోపము లెప్పటి కప్పుడు సవరించికొని బాగుపడును.

ఉ. దక్షుఁడు లేనియింటికిఁ బదార్థము వే యొకచోటనుండి వే
లక్షలు వచ్చుచుండినఁ బలాయనమై చను గల్లగాదు ప్ర
త్యక్షము వాఁగులుం వఱద లన్నియు వచ్చిన నీరు నిల్చునే
యక్షయ మైనగండి తెగినట్టితటాకములోన భా॥ 53.

టీ. దక్షుఁడు=సమర్థుఁడు, లేనియింటికి, పదార్థము=సొమ్ము, వేయొకచోటనుండి=మఱియొక తావునుండి, వేలక్షలు=వేయి లక్షలు, వచ్చుచుండిన, పలాయనమై చను=పాఱిపోవును, కల్ల కాదు=అబద్ధము కాదు, ప్రత్యక్షము=స్పష్టము, వాఁగులుం వఱదలు=సెలయేళ్ళు నదులు, అన్నియు వచ్చిన=ప్రవహించి పడిన, నీరు, అక్షయమైన గండి=తరుగని గండి, తెగినట్టి తటాకములోన=పడిన చెఱువులోన, నిల్చునే=ఉండునా.

తా. పెల్లుగా వఱదలు వచ్చినను గండిపడిన చెఱువులో నీరు నిల్వనట్లు సమర్థుఁడు లేని కుటుంబమునకు వచ్చినధనము నిల్వదని భావము.

ఉ. దానపరోపకారగుణధన్యత చిత్తములోన నెప్పుడుం
లేనివివేకశూన్యునకు లేములు వచ్చినవేళ సంపదల్
పూనినవేళ, నొక్కసరిపోలును, జీకున కర్ధరాత్రియుం
దైన నదేమి పట్టపగలైన నదేమియు లేదు భా॥ 54.

టీ. దాన=ఈవి, పరోపకార, గుణ, ధన్యత=పరుల కుపకారము చేయుట యను గుణమువలన కృతార్థత్వము, ఎప్పుడుం, చిత్తములోన=మనస్సున, లేని వివేక శూన్యులకు=లేని బుద్ధిహీనులకు, లేములు=దరిద్రములు, వచ్చినవేళ=కలిగినప్పుడు, సంపదల్=ఐశ్వర్యములు, పూనిన వేళ=ఉన్నపుడు, ఒక్క సరిపోలును=ఒకటిగానే యుండును, చీకునకుం=గ్రుడ్డివానికి, అర్ధరాత్రి యందైన=నడురేయి యైనను, పట్టపగలైన=మట్టమధ్యాహ్నమైనను, అదేమియు లేదు=ఆ మార్పు లేదు,

తా. గ్రుడ్డివానికి మట్టమధ్యాహ్నము నడురేయి యను భేదము తెలి యనట్లు దాన ధర్మ మెఱుంగని బుద్ధిహీనునకు సంపద లున్నను లే కున్నను నొక్కటియే యని తాత్పర్యము.

ఉ. దానము సేయఁగోరినవదాన్యున కీయఁగ శక్తి లేనిచో
నైనఁ బరోపకారమున కై యొకదిక్కునఁ దెచ్చియైన నీఁ
బూనును మేఘుఁడంబుధికిఁబోయి జలంబులు దెచ్చియీయఁడే
వాన సమస్తజీవులకు వాంఛిత మింపెసలార భా॥ ౫౫.

టీ. దానము=పరోపకారము, చేయఁ గోరిన వదాన్యునకు=చేయఁదలఁచిన దాతకు, ఈయఁగ=ఇచ్చుటకు, శక్తి లేనిచో=తగియుండనిచో, ఐన=ఐనను, పరోపకారమునకై=ఇతరులకు మేలు చేయుటకై, ఒక దిక్కున=వే ఱొకతావున, తెచ్చియైన, ఈ=ఇచ్చుటకు, పూనును=యత్నించును, మేఘుఁడు, అంబుధికి=వారాశికి, పోయి, జలంబులు=నీళ్ళు, తెచ్చి, సమస్త జీవులకు=సకల ప్రాణులకు, వాంఛితము=కోరిక, ఇంపెసలార=తీరునట్లుగా, వాన=వర్షము, ఈయఁడే=ఇయ్యఁడా.

తా. పరోపకారము చేయనెంచిన దాత తనదగ్గఱ ధనము లేకున్న నొరులయొద్ద నప్పు తెచ్చియైన పరోపకారము చేయును. మేఘుఁడు సము ద్రునియొద్ద నీరుగొని సకలజీవులకు సంతసము గలిగించు వాన గురియిం చుట లేదా.

ఉ. దానము సేయ నేరనియధార్మికుసంపద యుండియుండియుఁ
దానె పలాయనంబగుట తథ్యము బూరుగుమ్రానుగాచినన్
దానిఫలంబు లూరక వృథా పడిపోవవె యొండి గాలిచేఁ
గానలలోన నేమిటికిఁగాక యభోజ్యము లౌట భా॥ ౫౬

టీ. దానము=ధర్మము, సేయ నేరని, యధార్మికు సంపద=చేయని ధర్మములేనివాని భాగ్యము, ఉండి యుండియుఁ=నిలిచి నిలిచి, తానె=

తనంత దానె పలాయనంబు + అగుట=పోవుట, తథ్యము=నిజము, బూరుగు మ్రాను, కాచినన్=పండినను, దానిఫలంబులు=దానిపండ్లు, ఊరక, వృథా=పనికిరాక, ప్రయోజనము లేక, ఎండి, గాలిచే=వాయువుచేత, కానలలోనన్=అడవులలోన, అభోజ్యములౌట=భుజించుటకు వీలు లేనివగుట, ఏమిటికిఁగాక=ఎందుకుఁ గాక, పడిపోవవె=రాలవా

తా. బూరుగుచెట్టుపండ్లు పనికిరాకపోయినట్లు దానము చేయనివాని సంపద పరులకు తనకు దక్కక తానంత టది నశించును.

చ. నడవక చిక్కి లేమి యగునాఁడు నిజోదరపోషణార్థమై
యడిగిభుజించుటల్ నరులకారయవ్యంగ్యముకాదు పాండవుల్
గడుబలశాలు లేవురు నఖండవిభూతిఁ దొలంగిభైక్షముం
గుడువరె యేకచక్రపురిఁ గుంతియుఁ దా రొకచోట భా॥

టీ. నడువక=జరుగక, చిక్కి=కృశించి, లేమియగునాఁడు=దరిద్రమున్ననాఁడు, నిజోదర పోషణార్థము=తనకడుపు కూటికి, అడిగి, భుజించుటల్=తినుట, నరులకు=మానవులకు, ఆరయ=యోజింపఁగా. వ్యంగ్యము కాదు=నింద కాదు, పాండవుల్=పాండుపుత్రులు, కడు బలశాలు లేవురు=మిక్కిలి బలముగల యైదుగురు, అఖండ విభూతి=తరుగని యైశ్వర్యము, తొలంగి=విడిచి, భైక్షము=భిక్షాన్నము, కుంతియు=కుంతీదేవియును, తారు=తమరును, ఒకచోట=ఒక తావున, ఏకచక్రపురిన్=ఏకచక్రపురమందు, కుడువరె=తినరా.

తా. తొల్లి ధృతరాష్ట్రుడు దుర్యోధనుని ప్రేరణమున పాండవులకుఁ బాలీయక వెడలనడచిన యనంతరము వారణావతంబున దుర్యోధనునిచే నిర్మింపఁబడిన లక్కయింట పాండవులు వసించునాఁడు విదురునివలన నా యింటిరహస్య మెఱిఁగిన భీముఁ డటనుండి యొక యరణ్యమునకుఁగల బిలము ద్వారి నన్నదమ్ములను దల్లిని నిదురించుచుండఁ గొంపోవుచు నా యింటిని

ద్యాగా, శాల్చివైచి యనంతర మావృత్తాంత మంతయు మాతాసోదరుల కెఱింగించి వారితోఁగూడ నేకచక్రపురిఁ బ్రవేశించెను. ఆ పురమున బ్రాహ్మణవేషమున వారు భిక్షాటనము గావించిరి. అట్లె లేమిగల మానవులు భైక్షమున జీవించు టుచిత మని తాత్పర్యము.

చ. నుడువుల నేర్పు చాలని మనుష్యుఁ డెఱుంగక తప్పనాడినం
గడుఁ గృపతోఁ జెలంగుదురు కాని యదల్పరు తజ్ఞు లెల్లఁ ద
ప్పడుగులు వెట్టుచు న్నడచునప్పుడు బాలుని ముద్దుసేయఁగాఁ
దొడగుదు రింతెకాని పడఁద్రోయుదురే యెవరైన భా॥ 58.

టీ. నుడువుల నేర్పు=మాటల పొందిక, చాలని మనుష్యుఁడు, ఎఱుంగక=తెలియక, తప్పక + ఆడినన్=తప్పు చెప్పినను, తజ్ఞులు=తెలిసినవారు, కడు కృపతో=మిక్కిలి దయతో, చెలంగుదురు కాని=సంతోషింతురుగాని, అదల్పరు=కసరికొనరు. బాలుని=శిశువును. తప్పడుగులు=కుంటినడకలు, పెట్టుచున్నపుడు=నడచునపుడు, ముద్దుసేయఁగా=గాఢముగ ప్రేమించుటకు, దొడంగుదురు=ప్రయత్నింతురు, ఇంతెకాని, ఎవరైన=ఎట్టివారయిన, పడఁద్రోయుదురె=పడునట్లు త్రోయుదురా,

తా. మానవులు పసిబిడ్డ తప్పటడుగులు పెట్టుచుండ పడఁద్రోయక ప్రేమించి ముద్దుపెట్టుకొను వడువున పండితులు మాటపొందెఱుఁగక తప్పబలికినవాని నాదరింతురని భావము.

ఉ. నేరిచి బుద్ధిమంతుఁ డతినీతివివేకము దెల్పినం జెడం
గారణ మున్నవాని కది గైకొనఁ గూడదు నిక్కమే దురా
చారుఁడు రావణాసురుఁ డసహ్యము నొందఁడె చేటుకాలముం
జేరువ యైననాఁడు నిరసించి విభీషణుబుద్ధి భాస్కరా. 59.

టీ. నేరిచి=తెలిసికొని, బుద్ధిమంతుఁడు=తెలివి కలవాఁడు, అతినీతివివేకము=మిక్కిలి నీతిసారము, తెల్పినం=చెప్పినను, చెడ=చెడుటకు, కారణ

మున్నవానికి, అది=ఆగహాస్యము, కైకొన=తీసికొనుటకు, కూడదు=ఇష్ట ముండదు, నిక్కమే=నిజమే, దురాచారుఁడు. రావణుండు=దుష్టుఁడయిన రావణుఁడు, చేటుకాలము=చెడుకాలము, చేరువ గ్రైనవాఁడు=సమీపించిన వాఁడు, విభీషణుబుద్ధి=విభీషణుఁడుచెప్పిన బుద్ధులు, నిరసించి=తిరస్కరించి అపహాస్యము+ఒందఁడె=అయిష్టము పొందలేదా. తాత్పర్యము సుగమము

చ. నొగిలినవేళ నెంతటిఘనుండును దన్నొక రొక్కనేర్పుతో
నగపడి పోషిదిసేయక తనంతటబల్మికి రాఁడు నిక్కమే
జగమున నగ్నిహోత్రుఁడయినఁ గడుసన్నగిలంబడి యున్న నింధనం
బెగయఁగఁదోఁచి యూఁదక మఱెట్లును రవ్వులొకనేర్చు భా.

టీ. నొగిలిన వేళ=బాధ చెందినపుడు, ఎంతటి ఘనుండును=ఎంత గొప్పవాఁ డయినను. తన్ను, ఒకరు=పరులు, ఒక్కనేర్పుతో, ఒకయుపాయముతో. అగపడి=కనఁబడి, పోషిదిసేయక=పోషింపక, (అనఁగా సాయపడక) తనంతట=తనకుఁదానె, బల్మికిరాఁడు=బలమునుచెందఁడు, నిక్కమే=నిజమే, జగమున=ప్రపంచమున, అగ్నిహోత్రుఁడైన=అగ్నిహోత్రుఁడైనను, (తేజశ్శాలి యైనయగ్నిహోత్రుఁడును) కడుసన్నగిలంబడి=మిక్కిలికృశించి, ఇంధనంబు=చిదుకును, (కట్టెను) ఎగయఁగఁదోఁచి=రగులునట్లు లోనికుంచి ఊఁదక=వాయువుచేఁ బూరింపక, మఱి+ఎట్లు=మఱియేవిధమున, రవ్వులొకనేర్చు=మండును.

తా. తేజశ్శాలి యైనయగ్నిహోత్రుఁడు సైతము మంటలేనపుడు చిదుకుల నంటించి యూఁదనియెడ రగులకనివిధమున బాధచెందినవాఁ డెంతఘనుఁ డైనను పరులసాయము లేనిదె మరల బలము చెందలేఁడు, (అనఁగా చిదుకులసాయము లేనిదె మండనియగ్నిహోత్రునట్లు బాధచెందువాఁడు పరులసాయము లేక బలవంతుఁడు కాఁడని భావము

ఉ. పండితులైనవారు దిగువం దగనుండఁగ నల్పుఁడొక్కఁడు
ద్దండతఁ బీఠమెక్కిన బుధప్రకరంబుల కేమియెగ్గగుం
గొండొకకోఁతి చెట్టుకొనకొమ్మల నుండఁగఁ గ్రింద గండభే
రుండమదేభసింహనికురుంబము లుండవె చేరి భా. 61.

టీ. పండితులు=చదువుకొన్నవారు, ఐనవారు, దిగువన్=క్రింద, ఉండఁగ=నిలువఁగా, అల్పుఁడొక్కఁడు=నీచుఁడైనవాఁ డొకఁడు, ఉద్దండత=క్రూరత్వమున, పీఠము+ఎక్కిన=సింహాసన మెక్కిన, బుధప్రకరంబులకు=పండితసమూహములకు, ఏమి యెగ్గగున్=ఏమికీడగును, కొండొక కోఁతి=ఒకవానరము, చెట్టుకొనకొమ్మల=చెట్టుచివరకొమ్మల, ఉండఁగన్=ఉన్నచో, క్రింద, గండ...నికురుంబములు=గండభేరుండము, ఏనుఁగు, సింహము మున్నగువాని సమూహములు, ఉండవె=వసింపవా.

తా. చెట్టుకొమ్మచివర కోఁతి కూర్చుండినను క్రిందనున్న మదేభ సింహనివహంబుల కేమికొఱంతయు లేనట్లు మూర్ఖుఁ డైనవాఁడు సింహాసనాసీనుఁ డైనను పండితనివహమున కేకొఱంతయు నుండదు.

ఉ. పట్టున నిక్కుచున్ మదముపట్టి మహాత్ములఁ దూలనాడినం
బట్టిన కార్యముల్ చెడును ప్రాణముపోవు నిరర్థదోషముల్
పుట్టు మహేశుఁ గా దని కుబుద్ధి నొనర్చినయజ్ఞతంత్రముల్
ముట్టకపోయి దక్షునికి మోసమువచ్చెఁగదయ్య భా. 62.

దక్షుఁడు బ్రహ్మసభకుఁ బోయినపు డచ్చట నున్నవా రందఱు లేచి గౌరవించి రావించుతరి సమాధినిష్ఠుఁ డైనశివుఁడు తన్ను లేచి గౌరవింప వే దనుకోపము మనసున నుంచికొని తానుగావించు యజ్ఞమునకు శివు నాహ్వా నింపక పార్వతిని రావించి యామెయెదుట శివుని దూలనాఁడ కోపించి శివుఁ డగ్ని వీరభద్రాదుల సృజించి దక్షుని పరాభవించి యజ్ఞము ధ్వంసమును

చేసి రం డన వా రట్లు గావించిరి. ఆకథ నీపద్యమునఁ గవి యుదాహరించి నాఁడు. గర్వము గలవా రట్లె యగుదురు.

టీ. పట్టుగ నిక్కుచు=పట్టుదలతో నిగుడుచు, మదము పట్టి=గర్వించి మహాత్ముల=గొప్పవారిని. తూలనాడినన్=దూషించిన, పట్టినకార్యముల్=తలఁచినపనులు, చెడును, ప్రాణముల్-జీవములు, పోవు, నిరర్థదోషముల్=కారణములేని పాతకములు, పుట్టు, మహేశున్=శివుని, కాదని=తిరస్కరించి, (వలదని) కుబుద్ధిన్=చెడుబుద్ధిని, ఒనర్చిన యజ్ఞతంత్రముల్=చేసిన యాగప్రయత్నములు, ముట్టకపోయి=చెడిపోయి, దక్షునికిన్=దక్షప్రజాపతికి, నాసము=కీడు, వచ్చెగదయ్య=వచ్చెనుగదా.

చ. పరహిత మైనకార్య మతిభారముతోఁ జేసి నైనఁ బూనస
త్పురుషుఁడు లోకముల్ పొగడఁ బూర్వమునం దొక ఱాల [వర్షముం
గురియఁగఁ జొచ్చినం గడఁక గొబ్బున గోజనరక్షణార్థమై
గిరి నొక కేల నెత్తెనఁట కృష్ణుఁడు ప్రతిమాభాతి భా. 63.

పూర్వము గోపాలు రందఱు నింద్రయాగము సేయు చుండ దాని వలన ఫలము లే దని కృష్ణుఁడు వారికి బోధించి దానిని మాన్పించెను. ఆ ట్లాయాగము మానినందున కింద్రుఁడు గిట్టి వారిపై ఱాలవాన కురియింపఁ గృష్ణుఁడు గోవర్ధనగిరి నెత్తి పట్టి దానిక్రింద గోవులను గోపాలురను రక్షించెను. పిమ్మట నింద్రుఁడు కృష్ణునిశక్తికి మెచ్చి వానిమైత్రిపొంది కృష్ణుని గోవుల కధిపతిగాఁ జేసి చనెను, నాటనుండియుఁ గృష్ణునకు గోవిందుఁడు గోపాలుఁడు నను నామములు కలిగెను. గోవర్ధనగిరి మథురాపురముకడ నున్నది. మిక్కిలి భారమైన దైనను పరహిత మాచరించు మానవుఁడు బాధ చెందఁ డనుట కీకథ నుదాహరించినాఁడు.

టీ. పరహితము=పరులకుమేలు, ఐనకార్యము=అయినపని, అతి

భారముతోడిదియైన=మిక్కిలి కష్టముగలదైన, లోకముల్=జగములు, పొగడన్=మెచ్చునట్లు, పూను=(చేయ) ప్రయత్నించును, పూర్వమునందు=మున్ను, ఒక రాలవర్షమున్=రాలవాన, కురియఁగఁజొచ్చిన=కురియుచుండఁగా, కృష్ణుఁడు, కదిసి=సమీపించి, గొబ్బున=వేగముగా, గోజనరక్షణార్థమై=గోవులను జనులను కాపాడుటకయి, గిరిని=పర్వతమును, ఒకకేల=ఒకచేత, ఛత్రమురీతి=గొడుగువలె, ఎత్తఁడె=ఎత్తలేదా, ఎత్తెనని భావము.

చ. పలుచని హీనమానవుఁడు పాటిదలంపక నిష్ఠురోక్తులం
బలుకుచు నుండుఁగాని మతిభాసురుఁ డైనగుణప్రపూర్ణుఁ డ
ప్పలుకులఁ బల్కఁబోవఁడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండఁ దాఁ
దొలఁకుచునుండుఁగాని మఱితొల్కునె నిండుఘటంబు భా.

టీ. పలుచనిహీనమానవుఁడు=అతినీచుఁడైనవాఁడు, పాటి, దలంపక=ధర్మము తలపోయక, నిష్ఠుర + ఉక్తులన్=కఠినపు వాక్యములను, పలుకుచునుండుఁగాని=నుడువుచుండునుగాని, మతిభాసురుఁడు=బుద్ధిచేఁ బ్రకాశించువాఁడు. ఐనగుణప్రపూర్ణుఁడు=అయినగుణములతో నిండినవాఁడు, అప్పలుకుల=ఆమాటల, పల్కఁబోవఁడు, నిబద్ధిగ=నిజముగ, ఎట్లన, వెల్తికుండ=నీరునిండలేని కుండ, తాన్=తాను, తొలఁకుచునుండుగాని=కదలుచుండుగాని నిండుఘటంబు=నీరునిండగలకుండ, తొల్కునె=కదలునా. తాత్పర్యము సుగమము.

చ. పలుమఱుసజ్జనుండు ప్రియభాషలెపల్కుఁగఠోరవాక్యముల్
పలుకఁడొకానొకప్పు డవి పల్కినఁ గీడునుగాదు నిక్కమే
చలువకువచ్చి మేఘుఁ డొకజాడను దా వడగండ్లరాల్చినన్
శిలలగునోటు వేగిరమె శీతలనీరము గాక భాస్కరా. 65.

టీ. పలుమఱు=తఱచుగా, సజ్జనుండు=మంచివాఁడు, ప్రియభాషలె పల్కు=ప్రియాస్పదము లైనమాటలెపల్కు, కఠోరవాక్యముల్=కఠినపు

బల్కులు, పలుకఁడు, ఒకానొకప్పుడు=ఒకొక్క సమయమున, అవి=ఆకఠినపు బల్కులు, పల్కిన, కీడును గాద=నష్టము లేదు, నిక్కమే=నిజమే, చలువకు=చల్లదనమునకు, వచ్చి, మేఘుఁడు, వడగండ్ల=కరకను, రాల్చినన్=రాలునట్లు చేసినను, వేగమే=వెంటనె, శీతలనీరముగాక=చల్లనినీరుగాక, శిలలగునోటు=తాళగునా? (కావని భావము). తాత్పర్యము సుగమము.

ఉ. పాపపుఁద్రోవవాని కొకపట్టున మేను వికాస మొందినన్
లోపల దుర్గుణంబె ప్రబలుంగద నమ్మఁగఁగూడ దాతనిన్
బాపటకాయకున్ నునుపు పైపయిఁగల్గినఁ గల్గుఁగాక నే
రూపున దానిలోఁ గల విరుద్ధపుఁజేఁదు నశించు భా. 66

టీ. పాపపుత్రోవవానికి=దుష్టునకు, ఒకపట్టున=ఒకప్పుడు, మేను=శరీరము, వికాసము=కాంతి, పొందినన్, లోపల=మనసులో, దుర్గుణంబె=చెడుగుణమె, ప్రబలుంగద=హెచ్చునుగదా, ఆతనిన్=అదుర్మార్గుని, నమ్మఁగఁగూడదు=నమ్మరాదు, పాపటకాయకున్, పైపయిన్ నునుపు=పై మెఱుఁగు, కల్గినన్=ఉన్నను, దానిలోన్=దానిలోపల, కల విరుద్ధపుఁజేఁదు=ఉన్న సహింపరాని విషము, నశించు=నాశమగును, కాదని భావము.

తాత్పర్యము సుగమము.

ఉ. పూనిసభాగ్యరేఖ చెడిపోయినపిమ్మట నెట్టిమానవుం
డైనను వాని నెవ్వరుఁ బ్రియంబునఁ బల్కరు పిల్వ రెచ్చటం
దా నిది యెట్లొకో యనినఁ దథ్యము పుష్పము వాడి వాసనా
హీనత నొందియున్నయెడ నెవ్వరు ముట్టుదురయ్య భా. 67

టీ. పూనినసభాగ్యరేఖ=ఉన్న భాగ్యము, చెడిపోయినపిమ్మట=పోయినపుడు, ఎట్టిమానవుండైనను, వానిని=అయదృష్టహీనుని, ఎవ్వరు, ప్రియంబునన్

బల్కరు=ప్రేమతో పల్కరింపరు, పిల్వ రెచ్చటం=దరికి ఎచ్చటను రమ్మ నరు, తథ్యము=నిజము, పుష్పము=పూవు. పాడి=వదలి, వాసనాహీనతః=సుగంధము లేకపోవుట, ఒందియున్నయెడ=కలిగినపుడు, ఎవ్వరు, ముట్టుడు రత్యా=అంటికొందురు.

తా. వడలినపువ్వును స్వీకరింపనియట్లు భాగ్యహీనుని దరిచేర్ప రని భావము.

ఉ. పూరితసద్గుణంబు గలపుణ్యున కించుక రూపసంపదల్
దూరములైన వానియెడ దొడ్డగఁ జూతురు బుద్ధిమంతు లె
ట్లారయ గొగ్గులైన మఱియందులమాధురిఁ జూచి కాదె ఖ
ర్జూరఫలంబులం బ్రియముచొప్పడ లోకులు గొంట భా. 68.

టీ. పూరితసద్గుణంబు=పరిపూర్ణమైన మంచిగుణము, కలపుణ్యునకు=కలిగిన పవిత్రునకు, ఇంచుక=కొంచెము, రూపసంపదల్=సౌందర్య భాగ్యములు, దూరములైన=లేకున్నను, దొడ్డగ=గొప్పగా, వానియెడ=అట్టివానిని, బుద్ధిమంతులు=తెలివిగలవారు, చూతురు, ఎట్లు, ఆరయ=చూడగా, గొగ్గులైన=ముడతలుపడినను, మఱియందులమాధురి=వానియందలి మాధుర్యము, చూచి కాదె=తెలిసికొనికదా, ఖర్జూరఫలంబులు, ప్రియముచొప్పడ=ప్రేమపుట్ట, లోకులు=జనులు, కొంట=తీసికొనుట.

తా. గొగ్గులైనను మాధుర్యము గలవి గనుక జనులు ఖర్జూరఫలములు, కొనుచుండువిధమున రూపసంపద లేకున్నను గుణవంతు నాదరింతురు.

ఉ. ప్రల్లదనంబుచే నెఱుకపాటొకయింతయు లేక మెచ్చుటల్
బల్లిదుఁడైనసత్ప్రభు నబద్ధము లాడినఁ దున్గిపోదు రె
ట్లల్లసభాస్థలిం గుమతులై శిశుపాలుఁడు దంతవక్త్రుఁడుం
గల్లలు కృష్ణునిం బలికి గాదె హతంబగు టెల్ల భా. 69.

దంతవక్త్రశిశుపాలు రిరువురు సనకసనందనుల శాపమున నసురకృ
త్యములు కలవారై జనించిన జయవిజయులు. అందు దంతవక్త్రుఁడు, కల్మా
షపాదుని పౌత్రుఁడు మూలకుని పుత్రుఁడునైన దశరథునకు పుత్రుఁడగు వృద్ధ
శర్మునికి, వసుదేవునిచెలియ లైన శ్రుతదేవివలన పుట్టినకొడుకు. వీఁడు కృష్ణుని
చేత చంపఁబడెను, శిశుపాలుఁడు దమఘోషునకు వసుదేవునిచెలియ లైన
శ్రుతశ్రవవలనఁ బుట్టినవాఁడు. ఇతఁడు చేదిదేశమునకురాజు. ఇతఁడు నాలు
గు భుజములు కలిగి లలాటమున నేత్రము గలిగి జన్మించెను. జన్మించినతోడ
నె రాసభస్వరమున నేడ్చుచుండఁ దల్లిదండ్రులు భయకంపితు లై యేమియుఁ
దోఁచకుండిరి. అప్పు డశరీరవాణి "వీని నెవఁ డెత్తుకొనినపు డీమిక్కిలి
భుజములు మిక్కిలినేత్రము నడఁగిపోవునో యతఁడె వీని జంపువాఁ"డని పలి
కెను. ఆనుడుల నాలించిననాటనుండియు నీబాలుని వచ్చినవానినెల్ల నెత్తి
కొమ్మనుచుండిరి. ఒక్కనాఁడు వానితల్లి శ్రీకృష్ణు నెత్తికొమ్మన నతఁ డెత్తి
కొనెను. తోడనె రెండుభుజములు లలాటనేత్రము నంతరించెను. అదిచూచి
యామెయు నింటగలవారు నాశ్చర్యమునొందిరి. అప్పుడు శిశుపాలునితల్లి
నూరుతప్పులవఱకు తనకొమరుని చంపక క్షమించునట్లు వాగ్దానము చేయవల
సినదిగఁ గృష్ణుని కోరెను. అతఁడట్లే యొప్పుకొనెను. అనంతరము ధర్మజరా
జసూయమునాఁ డాతని నిందిప నూరుతప్పులును పూర్తి యగుటంజేసి శ్రీకృ
ష్ణుఁడు శిశుపాలుని సంహరించెను. బలవంతుఁ డగుప్రభువును దూషించు
వారిగతియునట్లె యనునీతిని కవి బోధించుచు నీకథ నుదహరించెను.

టీ. ప్రల్లదనంబుచే=దుష్టబుద్ధిచేత (వదరుఁబోతుతనముచేత) ఎఱుక
పాటు=తెలివి, ఒకయింతయు=కించెమైనను లేక, బల్లిదుఁడు=బలవంతుఁ
డు, ఐన సత్ప్రభుని=అయిన మంచిరాజును, అబద్ధములాడిన=కల్లలాడిన,
త్రుంగిపోదురు=నశింతురు, అల్లసభాస్థలిక=(ఆధర్మజుని) సభలో, కుమతు
లై=బుద్ధిహీనులై, శిశుపాలుఁడు, దంతవక్త్రుఁడు, కల్లలు=అబద్ధములు,
కృష్ణుని, పల్కి=గాదె, హతంబగుట=చచ్చుట.

ఉ. ప్రేమనుగూర్చి యల్పునకుఁ బెద్దతనంబును దొడ్డవానికిం
దా మతి తుచ్ఛపుంబని నెదం బరికింపక యీయరాదుగా
వామకరంబుతోడఁ గుడువం గుడిచేత నపానమార్గముం
దోమఁగవచ్చునే మిగులఁ దోఁచనిచేతలు గాక భా. 70

టీ. ప్రేమనుగూర్చి = ప్రియమందునంతమాత్రమున, అల్పునకు = నీచునకు, పెద్దతనంబును = పెద్దరికమును, దొడ్డవానికి = గొప్పవానికి, అతితుచ్ఛపుంబని = మిక్కిలినీచపుఁబని, ఎదం = మనస్సునందు, పరికింపక = ఆలోచింపక, ఈయరాదు = ఈయఁదగదు, వామకరంబుతోడ = ఎడమచేతితో, కుడువం = కుడుచుట, కుడిచేత, అపానమార్గముం = ముడ్డిని, తోమఁగవచ్చునే = కడుగుట కూడునా. తాత్పర్యము సుగమము.

చ. ఫలమతిసూక్ష్మమైనను నృపాలుఁడుమంచిగుణాఢ్యుఁడైనచో
నెలమి వివేకు లాతని కపేక్ష యొనర్తు రదెట్లు చంద్రికా
విలసనమైనఁ దా ననుభవింపఁ జకోరము లాసఁ జేరవే
చలువఁ గలట్టివాఁ డగుటఁ జందురు నెంతయుఁగోరి భా. 71

టీ. ఫలము = లాభము, అతిసూక్ష్మమైనను = మిక్కిలికొంచె మైనను, నృపాలుఁడు = రాజు, మంచిగుణాఢ్యుఁడు + ఐనచో = మంచిగుణములుకలవాఁడు అయినయెడ, వివేకులు = తెలివిగలవారు, ఆతనికి, అపేక్షయొనర్తురు = కోరుదురు, అదెట్లు, చకోరములు = వెన్నెలపుల్గులు. చంద్రికావిలసనమైన = వెన్నెల ప్రకాశమాత్రమయిన, తాను + అనుభవింప = తాము సేవింప, ఆస = కోరికతో, చలువఁగలట్టివాఁడగుట = చంద్రుఁడు) చల్లదనమిచ్చువాఁడు కనుక కోరి = అపేక్షించి, చేరవే = చేరరావా, చేరుదురని భావము.

తా. వెన్నెలపుల్గులు చంద్రికాంతికి సంతసించి చల్లఁదనమిచ్చు చంద్రుని సమీపించునట్లు ఫలము కొంచె మైనను మంచిగుణములు కలవాని చెంత నందఱుఁ జేరుదు రని భావము.

ఉ. బంధురసద్గుణాఢ్యుఁ డొకపట్టున లంపటనొందినైన దు
స్సంధిఁ దలంపఁ డన్యులకుఁ జాలహితంబొనరించుఁగాక శ్రీ
గంధపుఁజెక్క రాగిలుచుఁ గాదె శరీరుల కుత్సవార్థమై
గంధము లాత్మఁబట్టఁ దఱుగంబడియుండుటలెల్ల భా॥ 72.

టీ. బంధురసద్గుణాఢ్యుఁడు=ఒప్పిదమైన మంచిగుణములుకలవాఁడు, ఒకపట్టునన్=ఒకకారణమున, లంపటన్=ఆపదను, ఒందినైనన్=చెందినదైనను, దుస్సంధి=చెడుసలహా, అన్యులకున్=ఇతరులకు, తలంపఁడు=తలపెట్టఁడు, చాలహితంబు=మిక్కిలి మేలు, ఒనరించుఁగాక=చేయుఁగాక, శ్రీగంధపుఁజెక్క=మంచిగంధపుఁజెక్క, రాగిలుచు=ప్రకాశించుచు, శరీరులకు=దేహములకు, ఉత్సవార్థమై=సంతోషమునకు, గంధములు=పరిమళములు, ఆత్మఁబట్ట=తనయందుకలుగ, తఱుగంబడియుండుటలు=కోట్టఁబడియుండుటలు.

తా. మంచిగంధపుచెట్టు సుగంధమిచ్చి సకలజనులను సంతోషపెట్టును గాన తరుచు తఱుగఁబడుచుండునట్లు సద్గుణములుకలవాఁడు పరుల కుపకారముచేయునపుడు తాను పడరానిబాధ లొకవేళ పడవలసినను పడుచుండును.

చ. బలము దొలంగుకాలమున బ్రాభవసంపద లెంతధన్యుఁడైనా
నిలుపుకొనంగ నోపఁ డదినిశ్చయ మర్జునుఁ డశ్వదాదులం
గెలిచినవాఁడు బోయలకుఁ గీడ్పడి చూచుచుఁ గృష్ణుభార్యలం
బలువుర నీయఁడే నిలువఁబట్ట సమర్థుఁడుగాక భా॥ 73.

(బలరామకృష్ణులు ముక్తిఁ జెందినపిమ్మట వారలభార్యల నర్జునుఁడు గాపాడుచుండ నొకనాఁడు బోయలు కృష్ణునిపై గలతామసమున నతని భార్యలఁగొంపోవ యత్నించునతరి నర్జునుఁ డడ్డమై వారితోఁబోరి యోడియున్నతరి బోయలు కొందఱిని తీసికొనిపోయెను. బలము లేని కాలమున

ముకొన్నెంతదర్పమున్నవాఁడైనను నిలుపఁగొనలేఁ డను నీతి ప్రబోధించుట కీకథ కవి యుదాహరించె.

టీ. బలము=శక్తి, తొలంగుకాలమున=లేనివేళ, ప్రాభవసంపదలు=ప్రభుత్వభాగ్యములు, ఎంతధన్యుఁడున్=ఎంతగొప్పవాఁడును, నిలుపఁగొనఁగ నోపఁడు=నిలుపఁగొనలేఁడు, అదినిశ్చయము=అదినిజము, అర్జునుఁడు, ఈశ్వరాదులన్=శివుఁడుమున్నగువారిని, గెలిచినవాఁడు=జయించినవాఁడు, బోయలకు, కీడ్పడిచూచుచు=లొంగిచూచుచు, కృష్ణభార్యలను, నిలుపఁబట్టన్=నిలుపుటకు, సమర్థుఁడుకాక=శక్తిగలవాఁడుకాక, పలువుర=చాలమందిని, ఈయఁడే=ఇయ్యఁడా, (ఇచ్చెననుట).

చ. బలయుతుఁడైనవేళ నిజబంధుఁడు తోడ్పడుఁగాని యాతఁడే
బలము తొలంగెనేని తనపాలిటిశత్రు వదెట్లు పూర్ణుఁడై
జ్వలనుఁడు కానఁగాల్చుతఱి సఖ్యముఁజూపును వాయుదేవుఁడా
బలియుఁడు సూక్ష్మదీప మగుపట్టున నార్పదె గాలి భా॥ 74

టీ. బలయుతుఁడు=బలముకలవాఁడు, ఐనవేళ=అయినప్పుడు, నిజబంధుఁడు=తనచుట్టము, తోడ్పడుఁగాని=సాయపడునుగాని, అతఁడే=ఆబలవంతుఁడే, బలముతొలఁగెనేని=బలహీనుఁడైనయెడ, తనపాలిటిశత్రువు=(ఆచుట్టమే) తనకువిరోధి, అది, ఎట్లన=అది యేవిధమన, జ్వలనుఁడు=అగ్నిదేవుఁడు, పూర్ణుఁడై=పరితృప్తుఁడై, కానన్=వనమును, కాల్చుతఱి=అంటించుసమయమున, వాయుదేవుఁడు=గాలిదేవర, సఖ్యము=మైత్రి, చూపును, కాని, ఆబలియుఁడు=ఆబలముగల యగ్నిదేవుఁడు, సూక్ష్మదీపము=చిన్నదీపము, అగుపట్టున=అయినసమయమున, గాలి, ఆర్పదె=పోఁగొట్టదా.

తా. కాననమును దహించునాఁ డగ్నిహోత్రునకుఁ దోడైన వాయువు

చిన్నదీపము వెలిగించునాఁ డార్పోటుల బయుగలనాఁడు తోడయి
బంధుగముఁడు బలహీనయగినాఁడు [illegible]

ఉ. బల్లిదుఁ [illegible] త్ర్యభువు [illegible] యు [illegible] గాని [illegible] ల్లో
ల్లరివారు [illegible] చే [illegible] దే [illegible] దయ్యేటి
బల్లనిచుఁ [illegible] [illegible] కిల [illegible] [illegible]
ల్లున వెన్నెలల్ జగంబుచీ [illegible] బా [illegible] భా॥ 75

టీ. బల్లిదుఁడు=బలవంతుఁడు, [illegible] ప్రభువు [illegible] [illegible].
పాయక యుండి [illegible] గాని, [illegible] లో, [illegible]
వారు=సామాన్యజనులు, [illegible] [illegible], [illegible] =
అప్పటను, తేజము, కల్గు ప్రకాశము [illegible], [illegible] డు=[illegible]
నిచ్చు [illegible], ఎడసి=తొలఁగి, [illegible] కలు=[illegible], కోటి
యున్న, [illegible] పరి [illegible] కల్గ, పాయు=పోవు [illegible]
వెన్నెలల్ – వెన్నె [illegible] [illegible].

తా. [illegible] ప్రభువు [illegible] వెన్నె
గాయునట్లు [illegible] ప్రభువు [illegible] [illegible] కా
యుండదు

చ. భుజబల [illegible] ప్రభుతో [illegible] గాంచినవా [illegible]
[illegible]
[illegible]
గజమున దెచ్చి తల్లిపతికార్యము దీర్చెఁ [illegible] భా॥ 76.

(తొల్లి [illegible]
పక్షి [illegible] [illegible]

గజనిర్మాణమునకు వలయు మట్టిని తెప్పించి యాగజమును నిర్మించి వ్రత, మాచరించెను. అట్లు వ్రతమాచరించిన వార్తఁ గుంతి తన పుత్త్రులకడ చెప్పి తా నాచరింపలేననియు సంతమన్న మీరు తేలేరనియుఁ జెప్పి నిట్టూర్పు విడువ నర్జునుఁడు తల్లివంకఁ జూచి అమ్మా మంటియేనుఁగును చేయనేల ? నీకు వలయునేని యైరావతమునే కొనితెత్తు నని యాక్షణమ వెడలి యైరావతమును దెచ్చి తల్లిచే నావ్రతము జేయించెను. కావున నీకథ నీపద్యమున నుపహరింపఁబడియె. బలశాలు లగు పుత్త్రు లున్నవా రెంతటికార్యమైన సాధింతురను నీతి యిందుఁగలదు).

టీ. భుజబలశౌర్యవంతులు=భుజబలము శౌర్యము కలవారు, అగు పుత్త్రులు=తనకొడుకులు, కాంచినవారికిన్=కన్నవారికి, నిజ హృదయ + ఈప్సితార్థములు=తనదైన మనస్సుయొక్క కోరికలు, నిక్కముగాన్=నిజముగా, చేకుఱున్=లభించును, కుంతిదేవికిన్, జయ బలాఢ్యుఁడు అర్జునుఁడు=జయము గాంచు బలముగల అర్జునుఁడు, వీఁకపరాక్రమము=శూరులకుచితమైన ప్రతాపము, ఒప్పన్=ఒప్పునట్లు, సురనాగజమును=ఐరావతమును, తెచ్చి, తల్లి వ్రతకార్యముఁదీర్చఁడె=తల్లిచే వ్రతము చేయింపఁడా.

ఉ. భూనుతులైన దేవతలు పూర్వము కొందఱు వారివర్తనల్
మానిచరింపరో యనుచు మానవు లట్లు చరింపఁబోల దం
భోనిధు లన్నియుం దనదుపుక్కిటఁ బట్టె నగస్త్యుఁ డంచు నా
పూనిక కెవ్వఁ డోపు నదిపూర్వమహాత్త్వముసుమ్ము భా॥ 77.

టీ. భూనుతులు=భూమియందు పొగడఁబడువారు, ఐన దేవతలు కొందఱు=అయిన నాకవాసులు కొందఱు, వారి, వర్తనలు=వారి నడతలు, మాని, చరింపరో=తిరుగరా, అనుచు, మానవులు=మనుష్యులు, అట్లు=ఆ విధమున, చరింపఁబోలదు=తిరుగఁగూడదు, అంభోనిధులన్నియుం=సముద్రములన్నియు, తనదుపుక్కిటన్=తననోట, అగస్త్యుఁడు, పట్టెనంచున్=ఉంచెనని

అపూనికకు = అప్రయత్నమునకు, ఎవ్వఁడోపు = ఎవఁడు ప్రయత్నించును, అట్లు చేయుట = (అగస్త్యుఁడాకీతి) చేయుట, పూర్వమహాత్త్వము గాదె = మునుపటి మహిమగాదా,

తా. పూర్వులు చేసిన తప్పతోఁ బలు నడిచినని మానవులు నడవ గూడదు. అగస్త్యుఁడు సముద్రమును బుక్కిటఁబట్టె నని యొకఁ డాప్రయత్నము చేయఁగలఁడు.

ఉ. భూపతి కాత్మబుద్ధి మదిఁ బుట్టని చోటఁ బ్రధాను లెంతప్ర
    జ్ఞాపరిపూర్ణులైన నొకసాగదు కార్యము కార్యదక్షులై
    యోపిన ద్రోణభీష్మకృపముఖ్యు లనేకులు గూడి కౌరవ
    క్ష్మాపతికార్య మేమియుఁ జాలిరె చేయఁగ వారు భా॥ 78.

టీ. భూపతికి = రాజునకు, ఆత్మబుద్ధి = తెలివి, పుట్టని చోట = కలుగని చోట, ప్రధానులు = మంత్రులు, ఎంతప్రజ్ఞాపరిపూర్ణులైన = ఎంతశక్తి గలవారయిన, కార్యము = పని, కొనసాగదు = నెరవేరదు, కార్యదక్షులై = పనిచేయుటకు, ఓపిన = చాలియున్నను, ద్రోణ...అనేకులు = ద్రోణుఁడు, భీష్ముఁడు, కృపుఁడు మున్నగువారందఱు, కూడి = కలిసి, కౌరవక్ష్మాపతికార్యము = కురురాజుపని, చేయఁగ = చేయుటకు, చాలిరె = సమర్థులా.

తా. రాజు బుద్ధిలేనివాఁ డయినచో మంత్రులు ప్రజ్ఞావంతులయ్యు గార్యములు చేయలేరు. ప్రజ్ఞానిధులయిన భీష్మద్రోణాదు లున్నను కురురాజు కార్యము నెఱవేర్పఁజాలిరా.

ఉ. భూరిబలాఢ్యుఁడైనఁ దలపోయక నిక్కమువెంట్రుచే సహా
    కారము నొందుటల్ తగవుగాదనరాఁ డొకకేడ మోసపోవుఁగా
    విరివరేణ్యుఁ డర్జునుఁడు విల్లిక నీ సథకుండు నంచుఁ దా
    నూరక వింటి నెక్కిడఁగ నోపఁడు కృష్ణుఁడు లేమి భా॥ 79.

టీ. భూరిబలాఢ్యుఁడైన=మిక్కిలిబలముకలవాఁడయిన, తలపోయక=ఆలోచింపక, విక్రమశక్తిచే=పరాక్రమమున, అహంకారము=తనకు మించినవాఁడు లేఁ డను గర్వము, ఒందుట=పొందుట, తగవుగాదు=మంచిదిగాదు, అతఁ డొక్కడు=అతఁడొకవేళ, మోసపోవుగాః=మోసపోవునుగాదా, వీర వరేణ్యుఁడు అర్జునుఁడు=వీరుఁడగు అర్జునుఁడు, వింటికి=విల్లునకు, నేను అధికుండ=నేను గొప్పవాఁడ, అంచు=అనుచు, తాన్=తాను, ఉండక, కృష్ణుఁడు, లేమి=లేకపోవుట, ఎక్కిడనోపడు=ఎక్కుపెట్టలేఁడు.

తా. కృష్ణుఁడు లేనినాఁ డర్జునుఁడు వీరుఁడయ్యు విలువిద్య నాతి లేతియు విల్లెక్కుపెట్టలేకపోయెను. నేను బలవంతుఁడ నని గర్వపడువాఁడట్లె భంగపడును.

ఉ. భ్రష్టున కర్థవంతు లగుబాంధవు లెందఱు గల్గినన్ నిజా
  దృష్టము లేమి గావున దరిద్రత బాపఁగ లేరు సత్కృపా
  దృష్టిని నిల్పి లోకుల కతిస్థిరసంపద లిచ్చులక్ష్మి యా
  జ్యేష్ఠ కదేటికిం గలుగఁ జేయదు తోడఁబుట్టి భా॥ 80.

టీ. భ్రష్టునకు=చెడినవానికి, అర్థవంతులు=ధనముగలవారు, అగు బాంధవులు=పనికి వచ్చుబంధువులు, ఎందఱు, కల్గినన్=ఉన్నను, నిజాదృష్టము=తన భాగ్యము, లేదు, కావున, దరిద్రత=బీదతనము, పాపఁగలేరు=పోఁగొట్ట లేరు, సత్కృపాదృష్టిని=మంచిదయతో చూచు చూపును, నిల్పి=ఉంచి, లోకులకున్=జనులకు, అతిస్థిరసంపదలు=మిక్కిలి చెదరని సంపదలు, ఇచ్చు లక్ష్మి=ఇచ్చునట్టి లక్ష్మీదేవి, తోడఁబుట్టి=తోడఁబుట్టిన, ఆజ్యేష్ఠకున్=ఆజ్యేష్ఠాదేవికి, ఏటికిం గలుగఁజేయదు=ఎందుకు భాగ్యము లియ్యదు.

తా. లక్ష్మీదేవి జ్యేష్ఠాదేవితోఁ బుట్టి భాగ్యరేఖ లేనిదగుటచే నామెకు భాగ్య మెట్లిచ్చుట లేదో యట్లె సంపదగల బంధుజను లెంద ఱున్నను దారిద్ర్యునకు భాగ్య మొసఁగరు.

చ. మదిఁ దను నాసపడ్డయెడ మంచిగుణోన్నతుఁ డెట్టిహీనునిన్
వదలఁడు మేలుపట్టున నవశ్యము మున్నుగ నాదరించుఁగా
త్రిదశవిమానమధ్యమునఁ దెచ్చికృపామతి సారమేయమున్
మొదల నిడండె ధర్మజుఁడు మూఁగి సురావళి చూడ భా॥ 81.

(పరీక్షితునకుఁ బట్టముఁ గట్టి సోదరులతోడను ద్రౌపదితోడను గలిసి ధర్మరాజుఁ డరణ్యమున కేగుచుండ నొక్కొక్కరె వానియనుజులు భార్యయు మృతులై స్వర్గమున కేగిరి. కాని వారితో మొదటినుండియు వెంటనంటి వచ్చుకుక్క ధర్మజుని విడువదయ్యె. భార్యాసోదరులు కనఁబడక వగపున నడచుచున్న ధర్మజుని గొంపోవ దేవత లొకవిమానము తెచ్చి దానియందుఁ గూర్చుండు మని కోర నాధర్మజుఁడు వారు వలదని వారించుచున్నను దనవెంటవచ్చుకుక్కను విడువక తనతో నావిమానమున గూర్చుండఁబెట్టుకొని స్వర్గమునకుఁ బోయెను. ఈ కథ తన్నాశ్రయించినవాఁ డెంత హీనుఁడైన గుణోన్నతుఁడు విడువఁడనునీతి కిందుదహరింపఁబడియె).

టీ. మంచిగుణోన్నతుఁడు=మంచి గుణములతో నిండినవాఁడు, తన్ను, మది=మనస్సున, ఆసపడ్డయెడ=కోరినయెడ, ఎట్టిహీనునిన్=ఎంతనీచుఁడైనను వదలడు=విడువడు, మేలుపట్టున=మంచితరుణమున, మున్నుగ=ముందుగ, అవశ్యము=తప్పక, ఆదరించు=రక్షించును, ధర్మరాజు, త్రిదశవిమానమధ్యమున=దేవతావిమానమధ్యమున, సారమేయమున్=కుక్కను, తెచ్చి, కృపామతి=దయతో, మొదల=ముందర, ఇడఁడె=ఉంచెఁడా.

ఉ. మాటలకోర్వఁజాలఁ డభిమానసమగ్రుఁడు ప్రాణహానియౌ
చోటులనైనఁ దా నెదురుచూచుచునుండు గొలంకులోపల
న్నీటమునింగినప్డు దతి నీచము లాడిన రాజరాజు పో
రాటమొనర్చి నేలఁబడఁడాయెనె భీమునిచేత భా. 82

కురుపాండవయుద్ధములో నుభయపక్షముల సైన్యములు నశించి దుర్యోధనునకు కృప కృతవర్మాశ్వత్థామలు మువ్వురు మిగిలిననాఁడు పాండవులకు వెఱచి యొకకొలనిలోఁ దాఁగియున్న దుర్యోధనుని భీముఁడు నిందమాడ నటునిలువక వెడలివచ్చి భీమునితోఁ బోరాడి యోడి తెగెఁ కథ నభిమానము గలవారు ప్రాణహానికయిన నోర్తురు గాని మాటపడరని కోపానునీతి కిందుదహరింపఁబడియె.

టీ. మాటలపు (నిందతోఁగూడిన) పలుకులను, అభిమానధనుఁడు= పౌరుషముతోఁగూడినవాఁడు, ఓర్వఁజాలఁడు= సహింపలేఁడు. ప్రాణహాని యొదవుటైన= ప్రాణముపోవుటాయనగునైన, తాన= తాను, ఎదురుచూచుచు నుండి= సిద్ధముగ నుండును, కొలనిలోపల= చెఱువులో, నీట= నీటి యందు, మునిఁగినప్పుడు= క్రుంగియున్నప్పుడు, అతిహీనములాడిన= మిక్కిలి నిందావాక్యములాడిన, రారాజు= దుర్యోధనుఁడు, పోరాటమొనర్చి= యుద్ధముచేసి, భీమునిచేత, నేలఁబడఁడాయెనె= నేలఁగూలలేదా.

ఉ. మానవనాథుఁ డాప్తుఁ డగు మర్మమెఱింగినవాని నేలినం
 గాని జయింపలేఁ డహితులన్ గడు శస్త్రవిదుండు రామభద్రుఁడా
 దానవనాయకుం గెలువఁ డా నెటులోపుఁ దదీయనాభికా
 స్థానసుధన్ విభీషణుఁడు తాఁ గని చెప్పకయున్న భా. 83

శ్రీరామచంద్రుఁడు రావణునిశిరస్సులు త్రెవ్వి ఖండించినను తిరిగి మొలచుచుంటచే విసిగి యేమియుఁ దోఁచకున్నతఱి రావణునితమ్ముఁడగు విభీషణుఁడు శ్రీరామునితో రావణునినాభియం దమృతకలశ మున్న దనియు నది ముందుగ హరించిన గాని వానిప్రాణము హరించుట కష్ట మనియు జెప్పనతఁ డట్లుచేసెను. అనంతరము రావణుఁడు చచ్చెను. వైరిజనులమర్మము తెలిసినగాని జయమునుగాంచుట కష్టము. కావున వైరులమర్మ మెఱింగిన వారిని జేర్చి యాదరించుట మంచి దను నీతి కథ యుదాహరింపఁబడియె.

టీ. మానవనాథుఁడు= రాజు, ఆత్మరిపుమర్మము=తనశత్రువిని రహస్యము, ఎఱిఁగినవాని=తెలిసినవానిని, ఏలిసంగాని=రక్షించినగాని, అరులు=శత్రువులు, జయింపలేఁడు=గెలువలేఁడు, కార్ముకదక్షుఁడు=విలువిద్యలో నాఱితేఱినవాఁడు, రామభద్రుఁడు=(అయిన) శ్రీరామచంద్రుఁడు, దానవనాయకున్=రాక్షసరాజగు రావణుని, గెల్వన్=జయించుటకు, విభీషణుఁడు=వానితమ్ముఁడు విభీషణుడు, తదీయనాభికాస్థాన=రావణుని నాభిస్థలమున నున్న, సుధన్=అమృతమును, తారొగ్గని=చేర, చెప్పకయున్న=తెలుపకయున్న, తానెటులోపు= ఆశ్రీరాముఁడెట్లు సమర్థుఁడగును.

ఉ. మానవుఁడాత్మకిష్టమగు మంచిప్రయోజన మాచరించుచోఁ
గానక యల్పుఁడొక్కఁ డది గాదని పల్కిన వానిపల్కుకై
మానఁగఁ జూడఁ డాపని సమంచితభోజనవేళ నీఁగకా
లూనినవంటకంబు దినకుండఁగ నేర్చగునోటు భా. 84

టీ. మానవుఁడు=నరుడు, ఆత్మకిష్టము=మనస్సునకింపు, అగుమంచి ప్రయోజనము=ఐనమంచిపని, ఆచరించుచో=చేయుచో, కానక=తెలియక, అల్పుడు=నీచుడు, అదిగాదని=అదివలదని, పల్కిన=చెప్పిన, వానిపల్కుకై=వానిమాటకై, మానకజూడడు=విడువనెంచడు, సమంచితభోజనవేళ=భోజనకాలమందు, (సమంచిత=లెస్సగా ఒప్పుచున్న) ఈగ, కాలూనిన వంటకంటు=కాలునిలిపినవంటకము, తినకుండగ=తినుటమానుట, నేర్చగు నోటు=నేర్చగునా. తాత్పర్యము సుగమము.

ఉ. మానిని చెప్పునెల్లెఱుక మాలినవాఁ డటుచేసినన్ మహా
హానిఘటించు నేఘనునికైనను సంశయ మేర్పడెఁ గృపా
హీనతఁబల్కినన్ దశరథేశ్వరుఁ డంగనమాటకై గుణాం
భోనిధిరాముఁ బాసి చనిపోవఁడె శోకముతోడ భా. 85

టీ. మానిని=అన్నది, చెప్పునట్లు=పలికినట్లు, ఎఱుకమాలినవాడు=తెలివిలేనివాడు, అటు=ఆరీతి, చేసినన్, మహాహాని=గొప్ప అపకారము, ఘటించు=కలుగును, ఏఘనునకైనను=ఎంతగొప్పవానికయినను, సంశయము=సందేహము, (లేదు) ఉర్విపై=భూమియందు, కృపాహీనత=దయమాలి, పల్కినన్=నుడువఁగా, దశకంఠేశ్వరుడు=దశకంఠుఁడు, అంగనమాటకై=స్త్రీమాటకయి, గుణాఢ్యోద్ధరాంగనన్=సుగుణసంపన్నురాలయినధరాసుతన్, పాసి=విడిచి, శోకముతోడ=దుఃఖముతోడ, నశింపడే=నశించిపోడా. తాత్పర్యము సులభము.

చ. మును పొనరించుపాతక మమోఘము జీవులకెల్లఁ బూనియా
వెనుకటిజన్మమం దనుభవింపక తీఱదు రాఘవుండు వా
లిని బడనేసి తా మగుడ లీల యదూద్భవుఁడై కిరాతుచే
వినిశితబాణపాతమున వీడ్కొనఁడే తనమేను భా. 86

టీ. మును=పూర్వము+ ఒనరించుపాతకము=తొల్లి+చేసిన పాపము, అమోఘము=వ్యర్థముకానిది, జీవులకెల్లన్=ప్రాణులకెల్ల, పూనియావెనుకటి జన్మమందు=ప్రయత్నించి తరువాతిజన్మమున, అనుభవింపక తీరదు=పొందక తప్పదు, రాఘవుండు=శ్రీరాముఁడు, వాలినిబడనేసి=వాలినిచంపి, తాన్=తాను, మగుడన్=తిరిగి, లీలన్=విలాసమున, యదూద్భవుఁడై=యదువంశమునఁ బుట్టినవాఁడై, (కృష్ణుఁడై) కిరాతుచే=బోయచే, వినిశిత=వాడియైన, బాణపాతమునన్=బాణముదెబ్బచే, తనమేను=తనశరీరము, వీడ్కొనఁడే=విడువఁడా.

తా. వాలినిఁజంపినపాతకము మఱల జన్మమెత్తి కృష్ణుఁడై శ్రీరాముఁడనుభవించెను. ఎంతఘనుఁడైనను తనపాప మనుభవింపక తీరదు.

ఉ. రాకొమరుల్ రసజ్ఞునిఁ దిరంబుగ మన్ననఁ జేసినట్లు భూ
లోకములోన మూఢుఁ దమలోపల నంపరు నిక్కమేకదా
చేకొని ముద్దుగాఁ జదువుచిల్కను బెంతురు గాక పెంతురే
కాకము నెవ్వరైన శుభకారణ సన్మునిసేవ్య భా॥ 87.

టీ. శుభకారణ=శుభము లిచ్చువాఁడా, సన్మునిసేవ్య=మంచిమానులచే సేవింపఁబడువాఁడా, భాస్కరా, శాకోమరుల్ రాచబిడ్డలు, రసజ్ఞుని=రసికుని, తిరంబుగ=నిశ్చయముగా, పుష్కర=గౌరవమున, కుంచినట్లు, భూలోకమునందు, మూర్ఖు=మూర్ఖుని, తనలోపల=తనయింట, ఉంపరు=నిలుపరు, నిక్కమేటిదా=[illegible], చేకొని=తీసికొని, ముద్దుగా=ముచ్చటగా, [illegible]వుచిల్కను=పల్లించు చిలుకను, పెంతురుగాని=పోషింతురుగాని, కాకముఁ=కాకిని, ఎవ్వరైనన్=ఎట్టివారైనను, పెంతురె=పోషింతురా, తాత్పర్యము సుకరము.

ఉ. లోకములోన దుర్జనులలోన నెఱుంగక చేరరాదు సు
శ్లోకుఁడు చేరినం గవయఁజూతురు చేయుదు రెక్కసక్కెముల్
కోకిలఁ గన్నచోట గుమిగూడి యసహ్యపుఁగూఁత లార్చుచుం
గాకులు తన్నవే తఱిమి కాయము తల్లడమంద భాస్కరా. ౪౩

టీ. లోకములోన=జనులలోపల, (లోకశ్శబ్దః భువనే జనే అనుటవలన నిట లోకమనఁగా జను లని చెప్పవలెను. కోకిలయుఁ గాకియు నొక్కరీతినుండును. దుర్జనుఁడు సజ్జనుఁడు నొక్కరీతిగనుండును. కావున రూపము రెంటికి సమము. జనులలో దుర్జన సజ్జనభేదము చిత్తవృత్తి ననుసరించి యుండును.) దుర్జనులలోన దుష్టులమనస్సు, ఎఱుంగక=తెలియక, చేరరాదు=సమీపించరాదు, సుశ్లోకుఁడు=మంచికీర్తిగలవాఁడు, చేరినన్=సమీపించినన్, కవయఁజూతురు=చుట్టుకొనుటకు తలంతురు, ఎక్కసక్కెముల్=వేళాకోళములు, చేయుదురు, కోకిలన్=కోకిలను, కన్నచోట=చూచినచోట, గుమిగూడి=గుంపుగూడి, అసహ్యపుఁగూఁతలు=సహింపలేని అఱుపులు, అర్చుచున్=అఱచుచు, తఱిమి, కాయము=శరీరము, తల్లడమంద=బాధచెందఁ, కాకులు, తన్నవే=తన్నుచున్నవి.

ఉ. లోను దృఢంబు గాని పెనులోభిని నమ్మి యసాధ్య కార్యముల్
కానక పూను నే నతఁడు గ్రక్కునఁ గూలును నోటిపుట్టిపై
మానవుఁ డెక్కిపోవ నొకమాటు బుటుక్కున ముంపకుండునే
తా నొకలోతునం గెడసి దాఁటఁ దరింపఁగలేక భా॥ 89.

టీ. లోను = మనస్సు, దృఢంబుగాని = దిట్టమైనది కాని, పెనులోభిని = మిక్కిలి పిసినిగొట్టును, నమ్మి = విశ్వసించి, అసాధ్య కార్యముల్ = సాధింపలేనిపనులు, కానక = తెలియక, పూను నేని = ప్రయత్నించినయెడ, అతఁడు, గ్రక్కున = తొందరగా, కూలు = నశించును, ఓటిపుట్టిపై = ఓటినావమీద, ఎక్కి, పోవన్ = వెళ్ళగా, ఒకమాటు = ఒక్కసారి, తాన్ = తాను, తరింపగలేక = దాటలేక, లోతునన్ = ప్రవాహమధ్యమున, కెడసి = పడి, ముంపకుండునే = మునుగచేయకుండునా, (బుటుక్కున అనఁగా మునుగుట కనుకరణము) తాత్పర్యము సులభము.

ఉ వంచన యింతలేక యెటువంటిమహాత్ముల నాశ్రయించినం
గొంచెమె కాని మేలు సమకూడ దదృష్టము లేనివారికిన్
సంచితబుద్ధి బ్రహ్మ ననిశంబును వేఁడుచు మోయునట్టి రా
యంచకు దుంపతూండ్లు దిననాయెఁగదా ఫలమేమి భా॥ 90.

టీ. వంచన = మోసము, ఇంతలేక = కొంచెమైనను లేక, ఎటువంటిమహాత్ములన్ = ఎంతగొప్పవారైనయిన, ఆశ్రయించినన్ = దరిచేరినను, మేలు = ఉపకారము, అదృష్టము లేనివారికి = భాగ్యహీనులకు, కొంచెమె కాని = ఒక్కపరియే కాని, సమకూడదు = రాదు, సంచితబుద్ధి = కూడినబుద్ధితో, బ్రహ్మ = బ్రహ్మదేవుని, అనిశంబును = ఎల్లప్పుడును, వేఁడుచు, మోయునట్టిరాయంచకు = మోయుహంసకు, దుంపతూండ్లు = తామరతూండ్లు, దిననాయెగదా = తినవలసెగదా, ఫలమేమి =

(గొప్పవారి) నాశ్రయించిన లాభమేమి ? గొప్పవారి నాశ్రయించిన లాభము లేదని భావము.

ఉ. పట్టుచు తండ్రి యత్యధమవర్తనుఁడైనను గాని వానికిం
బుట్టినపుత్రకుండు తనపుణ్యవశంబున దొడ్డధన్యుఁడౌ
నెట్టన మఱ్ఱివిత్తు మునుపెంతయుఁ గొంచెము దానఁ బుట్టునా
చెట్టుమహోన్నతత్వమును జెందదె శాఖలనిండి భా॥ 91.

టీ. పట్టుచు=కృశించుచు, తండ్రి=జనకుఁడు, అత్యధమవర్తనుఁడు=మిక్కిలినీచముగ నడచువాఁడు, ఐనను కాని=అయినప్పటికిని, వానికిం=అట్టివానికి, పుట్టినపుత్రకుండు=కలిగిన కొడుకు, తనపుణ్యవశంబున, దొడ్డధన్యుఁడౌ=మంచిపుణ్యవంతుఁడగును, ఎట్టన=ఏరీతిగ, మఱ్ఱివిత్తు, మునుపు=తొలుత, ఎంతయుఁగొంచెము=మిక్కిలిచిన్నది, దాన=ఆవిత్తనమున, పుట్టునాచెట్టు=పుట్టినయాచెట్టు, శాఖల నిండి కొమ్మలతో నిండి, మహోన్నతత్వమును=మిక్కిలి గొప్పతనమును, చెందదె=పొందదా.

తా. మఱ్ఱివిత్తనము కొంచెమయినను మహావృక్షము పుట్టినట్లు తండ్రి నీచుఁడయినను కొడుకు మహాపుణ్యాత్ముఁడు కావచ్చును.

చ. పలనుగఁ గానలందుఁ బ్రతినన్నమునం బులి నాలుగైదుపి
ల్లలఁ గను దూడనొక్కటి నిలంగను ధేనువు రెండుమూడునే
డుల కిటులైన బెబ్బులికుటుంబము లల్పము లాయె నాలమం
దలు గనువృద్ధిఁ జెందవె యధర్మము ధర్మము దెల్ప భా॥ 92.

టీ. పలనుగ=తగినట్లు, కానలందు=అడవులందు, ప్రతివర్షము=ప్రతిసంవత్సరము, పులి, నాలుగైదుపిల్లల, కను=కొనుచుండును, ధేనువు=గోవు, దూడనొక్కటి=ఒకగనొక్కదానిని, రెండుమూడునేడులకు=రెండు మూడు సంవత్సర

ములను, కను = కనుచుండును, అటులైన = అట్లయినను, బెబ్బులికుటుంబములు = పులులకుటుంబములు, అల్పములాయె = తక్కువయయ్యె, ఆలమందలు = గోవులగుంపులు, వృద్ధిజెందవె = అభివృద్ధిపొందవా, అధర్మమును ధర్మమును, తెల్ప = తెల్పుటకు.

తా. ధర్మాధర్మములు తెలుపుటకో యనునట్లు కానలయందు పులులు ప్రతిసంవత్సరము నాలుగయిదుకూనలఁ గనుచున్నను, వృద్ధియగుటలేదు. రెండు మూడుసంవత్సరములకొకదూడను గనుచున్నను గోగణంబు లభివృద్ధిజెందుచున్నవి.

చ. వలవదు కూర్పసంగతి యవశ్య మొకప్పుడు సేయఁబడ్డచోఁ
గొలఁదియె కాక యెక్కువలు గూడవు తమ్ముల పాకులోపలన్
గలసిననున్న మించుక యకాక మఱించుక యెక్కువైనచో
నలుగడఁ బొబ్బచుట్టు వలె నాలుక పొక్కక యున్నె భా॥ 93.

టీ. కూర్పసంగతి = దుష్టునితోఁ జెలిమి, అవశ్యము = తప్పక, వలవదు = కూడదు, ఒకప్పుడు = ఒక్కతఱి, చేయబడ్డచో = చేసినయెడల, కొలఁదియెకాక = కొంచెమెకాని, ఎక్కువలు = విస్తారము, కూడవు, తమ్ములపాకులలోపలన్, కలసిననున్నము = చేర్చినసున్నము, ఇంచుకయకాక = కొంచెమెకాని, మఱించుక యెక్కువైనచో = మఱికొంచెము అధికమయినచో, నలుగడ = నాల్గుప్రక్కల, బొబ్బచుట్టు వలెను = (పుండుటకనుకరణము) నాలుక, పొక్కకయున్నె = పుండ్లుపడకయుండునా.

తా. దుష్టునిచెలిమి కూడదు. ఒకవేళ చేయవలసిన తటస్థించునెడ స్వల్పముగ నుండవలెను. అతిగఁగూడదు. తమ్ములపాకులను సున్నముకొంచెముకాని యెక్కువరాసిన నాలుక పుండ్లుపడకుండునా లేదా.

ఉ. వానికి విద్యచేత సిరి వచ్చెనటంచును విద్య నేర్వఁగాఁ
బూనినఁ బూనుఁగాక తనపుణ్యము చాలక భాగ్యరేఖకుం
బూనఁగ నెవ్వఁడోపు సరిపోఁ జెవి పెంచునుగాక దృష్టతా
హీనుఁడు కర్ణభూషణము పెట్టి భరింపఁగనోపు భా. 94.

టీ. వానికి=అతనికి, విద్యచేత, సిరి=సంపద, వచ్చెనటంచు=కలిగెనని, విద్య=చదువు, నేర్వఁగాన్=నేర్చుకొనుటకు, పూనినన్=ప్రయత్నించినను, పూనుగాక=ప్రయత్నించుఁగాక, తనపుణ్యము=తనసుకృతము, చాలక=సరిపోక, భాగ్యరేఖకున్=అదృష్టమునకు, పూనన్=ప్రయత్నించుటకు, ఎవ్వఁడోపు=ఎవఁడు సమర్థుఁడగును, సరిపోక=సరిపోవునట్లు, చెవిపెంచునుగాక=చెవి (తమ్మికి కుట్టు) పెంచునుగాక, అదృష్టతాహీనుఁడు=భాగ్యహీనుఁడు, కర్ణభూషణములు=తమ్మెట్లు, భరింపన్=పెట్టుకొనుటకు, ఓపునా=ఎట్లు సమర్థుఁడగును.

తా. వానికి విద్యచేత సిరి వచ్చెనని వాఁడు విద్యకై ప్రయత్నించినను వాఁడెల్ల భాగ్యవంతుఁడు కాఁడు. కమ్మలు పెట్టి చూచుటకు చెవి పెంచుకొన వచ్చుఁగాని కమ్మలు గలిగించుటకు సాధ్యముగాదు.

ఉ. సంతతపుణ్యశాలి నొకచాడ్పున సంపద వాసిపోయి నా
నంతటఁ బోక నెట్టుకొని యప్పటియట్లు వసించియుండు మా
సాంతమునందుఁ జందురుని యున్నికి కీలెడ వాసి పోయినం
గాంతి వహింపఁడో టుతిరుగంబడి దేహమునిండ భా. 95.

టీ. సంతత పుణ్యశాలికిన్=ఎడతెగని పుణ్యాత్మునికి, ఒకచాడ్పున=ఒక విధముగా, సంపద=భాగ్యము, వాసిపోవ=తొలఁగిచనిన, తాన్=ఆభాగ్యము, అంతటన్=అంతమాత్రమున, పోక=చనక, నెట్టుకొని=పొందుకొని, అప్పటియట్లు=వెనుకటివలెనే, వసించియుండు=నిలిచియుండును, మాస + అంతమునందు

అమవసనాడు, చందురునియన్ని కళల్ = చంద్రునికళలన్నియు, పెడబాసి = విడిచి, పోయినఁ = చనినను, తిరుగఁబడి = తిరిగి, దేహమునిండ = శరీరమునిండ. కాంతివహింపడొ టు = ప్రకాశమునుబొందుటలేదా.

తా. దేవతల కాహారముగ నొక్కొక్కకళ నర్పించినప్పన్నియున నమవ సనాడు విడిచినతనకళలన్నియుఁ జంద్రుఁడు క్రమక్రమముగ కాంతివహించిన చంద్రునివలె కాలవైపరీత్యమున భాగ్యముపోయినను పుణ్యాత్ముఁడు తిరిగిపొందును.

చ. సకలజనప్రియత్వము నిజంబుగఁ గల్గినపుణ్యశాలి కొ
క్కొకయెడ నాపదైనఁ దడ వుండదు వేగమె పాసిపోవుఁగా
యొకలుషమూర్తి యైనయమృతాంశుని రాహువుతొన్న
మ్రింగినం
డెకటకమాని యుండదె ప్రవృత్తిఁ దొల్లిటియట్ల భా॥ 96.

(రాహువు గ్రహములలో నొకటి. తొల్లి రాక్షసుఁడు. విప్రచిత్తి వీని తండ్రి. సింహిక తల్లి. రాహుకేతువు లిరువురు కశ్యపునిపౌత్రులు, మోహినీ వేషధారి యైనవిష్ణుదేవుఁ డమృతమును దేవతలకు పంచియిచ్చునాఁ డీరాహువు దేవతావేషమున దేవతలమధ్యనుండఁ గని వానిశిరస్సు తెగనఱక మొండెము, రాహువు శిరస్సు కేతువు నయ్యె నందురు. మఱియు సూర్యచంద్రు లీ మర్మము నెఱిఁగి విష్ణునకెఱిఁగించుటచే వారి నెప్పుడు రాహుకేతువులు బాధించుటయుఁ గలదు. రాహువు సర్పరూపియనియుఁ బ్రసిద్ధి కలదు. రాహువుచే బాధింపఁబడి తొల్లిటియట్లున్న చంద్రునట్లు పుణ్యాత్మున కాపదగలిగినను వెనుకటిరీతి నుండు ననుట కీకథ నుదాహరించె).

టీ. సకలజనప్రియత్వము = అందఱుజనులకు నిష్టముగానుండుట, నిజంబుగ = సత్యముగ, కల్గినపుణ్యశాలి = ఉన్నపుణ్యాత్ముఁడు, ఒక్కొకయెడ = ఒక్కొక

సమయమున, ఆపదైన=కీడుగల్గిన, తడవుండదు=చాలకాలముండదు, వేగమె=వెంటనె, పాసిపోవు=తొలగిపోవు, అకలు......కుఁడు=కలంకము లేనిచంద్రుఁడు, రాహువు, తన్ను, మ్రింగిన=మ్రింగినను, టకటక=భయము మాని=వదలి, వృథస్థితి=స్థైర్యముతో, ఎప్పటియట్ల వెనుకటివలెనే, ఉండఁడె=ఉండఁడా, (ఉండును).

ఉ. సన్నుతకార్యదక్షుఁ డొకచాయ నిజప్రభ యప్రకాశమై
యున్నపుడైన లోకులకు నొండొకమేలొనరించు సత్త్వసం
పన్నుఁడు భీముఁ డాద్విజులప్రాణము గావఁడె యేకచక్రమం
దెన్నికగా బకాసురుని నేపున రూపడఁగించి భూవరా॥ 97.

(బకాసురుఁ డేకచక్రపురసమీపారణ్యమున నుండి యాపురవాసులతో నను దినమొక్కొక యింటియజమాని బండెడన్నము గొండెనుపోతులు నొక పురుషుఁడు తన కాహారముగఁ బంప నియమించికొని యారీతిని తినుచుండెను. పాండవులు లాక్షాగృహదహనానంతర మాపురిని బ్రాహ్మణవేషములతోఁ జేరి యొకబ్రాహ్మణునియింట నుండ నొక్కనాఁ డాయింటిబ్రాహ్మణుఁడు బకున కాహారము బంపవలసి కన్నకొమరుని బంపఁజాలక విలపించుచుండ కుంతి తనకొమరుఁ డగుభీముని బంపుదు నని చెప్పెను. అనంతరము భీముని కుంతి పంప నతఁ డాబకుని జంపి పురవాసుల రక్షించెను. తన తేజ మడఁగి నను కార్యదక్షుఁ డొరుల కుపకృతి సేయుననుట కిదియుదహరింపఁబడియె.)

టీ. సన్నుత కార్యదక్షుఁడు=కీర్తింపదగిన కార్యసాధకుఁడు, ఒక చాయ=ఒకప్పుడు, నిజప్రభ=తనతేజము, అప్రకాశమై=కాంతిలేనిదై, ఉన్న పుడైన, లోకులకు=జనులకు, ఒండొకమేలు=ఒక్కయుపకారము, ఒనరించు= చేయును, సత్త్వసంపన్నుఁడు భీముఁడు=బలశాలియైన భీముఁడు, ఏకచక్ర మందు, ఎన్నికగా=ప్రసిద్ధముగా, ఏపున=బలమున, బకాసురుని=బకుఁడను రక్కసుని, రూపడఁగించి=చంపి, ఆద్విజులప్రాణము=ఆబ్రాహ్మణుల ప్రాణము, కావఁడే=రక్షింపఁడా, రక్షించె ననుట,

చ. సరసగుణప్రపూర్ణునకు సన్నపుదుర్గుణ మొక్కవేళయం
దొరసిన నిట్టు నీకుఁదగునో యని చెప్పిన మాననేర్చుఁగా
బురద యొకించుకంత తముఁ బొందినవేళలఁ జిల్లవిత్తుపై
నొరసిన నిర్మలత్వమున నుండవె నీరములెల్ల భా. 98

టీ. సరసగుణప్రపూర్ణునకు = మంచిగుణములు కలవానికి, సన్నపుదుర్గుణము = చిన్న చెడుగుణము, ఒక్కవేళయందు = ఒకసమయమున, ఒరసిన = కలిగిన, ఇట్టు = ఈరీతి, నీకు, తగునో యని = తగియుండునా యని, చెప్పిన, మాననేర్చుఁగా = మానునుగదా, నీరములెల్ల = నీళ్లన్నియు, బురద = బాడి, (మన్ను) ఒకించుకంత = మిక్కిలి కొంచెము, తము బొందిన వేళల = తమ్మంటినతరి, చిల్లవిత్తు = ఇండుపగింజ, పై = తమమీఁద, ఒరసిన = అంటిన, నిర్మలత్వమున = మలినము లేకుండ, ఉండవె = ఉండవా. ఉండు ననుట.

తా. బురద తగిలిననీళ్లు చిల్లగింజ తగిలిన నిర్మలమై యుండునట్లు మంచివాఁడొకవేళ చిన్నతప్పు చేసినను వలదనిన మాని వెనుకటి యట్లుండును.

చ. సరసదయాగుణంబుగలదాత మహిం గడునొచ్చియుండినం
దఱుచుగ వానికాసపడి దాయఁగవత్తురు లోకులెట్లనం
జెఱకురసంబు గానగను జిప్పిలిపోయినమీఁదఁ బిప్పియై
ధరఁబడియున్నఁ జేరవె ముదంబునఁ జీమలు పెక్కు భా. 99.

టీ. సరసదయాగుణంబు = రసయుక్తమైన దయయను గుణము, గల దాత = గలదాత, మహిన్ = భూమియందు, కడునొచ్చియుండినన్ = మిక్కిలి బీదవాఁడైయున్నను, తఱుచుగ = విస్తారముగా, వానికి, ఆసపడి = కోరి, లోకులు = జనులు, దాయఁగవత్తురు = సమీపింతురు, చెఱకురసంబు, గానుగను = గానుగలో, చిప్పిలిపోయిన మీఁద = కారిపోయిన పిమ్మట, పిప్పియై = నిస్సారమై, ధర = భూమియందు, పడియున్న, చీమలు, ముదంబున = సంతోషముతో, చేరవె = చేరవా

తా. రసహీనమైన చెరుకుపిప్పికి చీమలు చేరినట్లు సరసదయాగుణసంప న్నుఁడైనదాత దరిద్రుఁడైనను జనులు యాచింప నేగుదురు.

ఉ. సారవివేకవర్తనల సన్నుతికెక్కినవారిలోపలం
జేరినయంత మూఢులకుఁ జేపడదాసడి యెట్లు లన్నఁ గా
సారములోన హంసములసంగతి నుండెడి కొంగపిల్ల కే
తీరునఁ గల్గనేర్చును దదీయగతుల్ తలపోయ భా. 100.

టీ. సారవివేకవర్తనల=మంచియోగ్యమైన ప్రవర్తనచే, సన్నుతికిన్=ప్రసిద్ధికి, ఎక్కినవారిలోన్=చెందినవారిలో, చేరినయంత=ఉన్నమాత్రమున, మూఢులకు=తెలివిమాలినవారికి, చేపడదాసడ=వానిప్రవర్తన రాదు, కాసారములోన=చెరువులో, హంసల సంగతిన్=అంచలపొత్తున, ఉండెడికొంగ పిల్లకు, తదీయగతుల్=ఆయంచనడలు, ఏతీరునన్=ఏవిధముగ, తలపోయఁగ= ఆలోచింపఁగా, కల్గనేర్చు=కలుగును.

తా. కొలనిలోనున్నంతమాత్రమున రాయంచనడలు కొంగకెట్లు రావో యట్లె వివేకులతో గలసి తిరిగినంతలోన మూఢునికి వారిగుణములు రావు.

ఉ. స్థానము తప్పవచ్చునెడఁ దానెటువంటిబలాఢ్యుఁడైన నిజ
స్థానికుఁడైనయల్పునికి తంబుననైనను మోసపోవుఁగా
కానలలోపలన్ వెడలి గంధగజం బొకనాఁడు నీటిలోఁ
గానకచొచ్చినన్ మొసలికాటున లోఁ బడదోటు భా. 101.

టీ. స్థానము=ఉనికి, తప్పివచ్చునెడ=విడిచిపోవునెడ, ఎంతబలాఢ్యుఁడున్=ఎంతబలవంతుఁడయినను, తాన్=తాను, నిజస్థానికుఁడు=తనయునికి నున్నవాడు, ఐనఅల్పునికి=అయినను పనికిమాలిన, మోసపోవుఁగ=ఓడింపఁబడును గదా, గంధగజంబు=ఏనుఁగు, (ఇట్టి నిండదు మోక్షణికి నదా మొదలిగాను) ఒకనాఁడు=ఒకదినమున, కానలలోపలన్=అడవులలో,

వలి=బయలుదేఱి, కానక=తెలియక, (నీటిలోఁ జొచ్చినన్=దిగఁగా, మొ సలికాటునకు=మకరికి అపుడు, లోబడదోటు=లొంగలేదా.

తా. తననివాసము విడిచినప్పుడు బల్వురిచేతయితరులు బాధ పడవలసి వచ్చును. నీటిలో నున్నయేనుఁగు మొసలికాటునకు చిక్కలేదా.

చ. సిరిగలవాని కెయ్యెడలఁ జేసినమేలది నిష్ఫలంబగున్
నెఱిగుఱి గాదు పేదలకు నేర్పునఁ జేసిన సత్ఫలంబగున్
వఱపునవచ్చి మేఘుఁ డొకవర్షము వాడినచేలమీఁదటం
గురిసినఁగాక యంబుధులఁ గుర్వఁగ నేమిఫలంబు భా 102.

టీ. సిరి=సంపద, కలవానికి=ఉన్నవానికి, ఎయ్యెడల=ఎప్పుడయినను, చేసినమేలు=చేసినయుపకారము, అది, నిష్ఫలంబు+అగున్=వ్యర్థమగును, నెఱి గుఱి కాదు=నేర్పుగా యుక్తముకాదు, పేదలకు=బీదలకు, నేర్పునఁ జేసిన=తెలిసి చేసిన, సత్ఫలంబు=మంచిఫలము నిచ్చును, వఱపున వచ్చి=వానలేనప్పుడు వచ్చి, మేఘుఁడు, ఒకవర్షము=ఒకవాన, వాడినచేల మీఁదటన్=క్రిందపడిన పైరుమీఁద, కురిసినగాక=వర్షించినగాక, అంబుధుల=సముద్రములమీఁద, కుర్వఁగ=వర్షింపగ, ఏమిఫలంబు=ఏమిలాభము.

తా. ఎండిన చేలమీఁద పడయక సముద్రమున కురిసినవాన యెంత ఫలదాయకమో దరిద్రునకు దానమీయక భాగ్యవంతునకు దానమిచ్చుటయు నంతఫలదాయక మే.

ఉ. సిరి పదిలంబుగాఁ గలుగు సింహగుహాంతరముల్ సొచ్చినన్ బారున గలకుంభస్థలముల్
కరుల వధింపఁగా నచటఁ గల్గును దంతచయంబు మౌక్తికాల్
హారువుగ నక్కబొక్కకడ నాశ్రయమందిన నేమి గల్గెడుం
గోరె లుడుముతోఁకలును గొమ్ములు నెమ్ములుఁగాక భా 103

టీ. సిరి=సంపద, వలెనని=కావలయునేడ, సింహగుహాచెంత=సింహ [illegible], [illegible], [illegible], [illegible]

వధింపఁగా=చంపఁగా, అచట్లు అతోపున, దంతిచయంబు=దంతములసమూహ ముయు, ముత్యముల్=ముత్తెములు, (ఏనుఁగుకుంభస్థలమున ముత్తెము లుండు నని ప్రసిద్ధి) హారువుగా=దక్కఁగా, నక్కలు కొక్కెరకున్=నక్కకలుగుదగ్గఱ, ఆశ్రయమందిన=చేరిన, గొరికలు=(మాంసపు) ముక్కలు, మాంసతో కలును, కొమ్ములు, ఎముకలు=ఎముకలు, గాక, ఏమిగ్రహించు=ఏమిదక్కును.

తా. భాగ్యము కలయునెడ గొప్పవారి నాశ్రయించవలెను గాని నీచు నాశ్రయించిన లాభము లేదని భావము.

చ. స్థిరతరధర్మవర్తనఁ బ్రసిద్ధికి నెక్కినవాని నొక్కము
ష్కరుఁ డతినీచవాక్యములఁ గాదనిపల్కిన నమ్మహాత్ముఁ డుం
గొఱఁత వహింపఁ డయ్యెడ నకూరితపూర్ణసుధాపయోధిలో
నరుగుచుఁ గాక రెట్ట ... డిపఁ దున నేమికొ ... భా. 104.

టీ. స్థిరతరధర్మవర్తన ... చేత, ప్రసిద్ధికి నెక్కిన వాని=కీర్తిఁ జెందినవాని, ఒక్కముష్కరుఁడు=ఒకదుష్టుఁడు, అతినీచవాక్యము లు=మిక్కిలినిందలు, కాదని ... దూషించి, పల్కినన్=తిట్టిన, అమ్మహాత్ముఁడు అధర్మాత్ముఁడు, కొఱఁతవహింపడు=తక్కువవాడు, అరుగుచు=పోవుచు, కాక =కాకియు, అకూరిత...పయోధిలో=మేరలేని పాలసముద్రములో, రెట్ట యిడినందున=వేసినందున, ఏమికొఱఁత(ఆసముద్రమున) కమిలోపము, (స ముద్రములో కాకరెట్ట అనుసామెతకలదు)

తా. ధర్మప్రవర్తనుని మూఢుఁడు దూషించిన ... లేదు. సముద్ర ములో కాకిరెట్ట వేసిన ... కమున లోపము

చ. స్ఫురదరికర్మముతో బలుపుతో గాంచినఁగాక మూఢము
ష్కరుఁడు గణింపఁగ దేశములు గల్పుగా ... శకిలితాంగుళా
భరణము లంగుళీయంబుల ... భస్తుతి: బెట్టఁ గాక గాజులు
గరములు ... విలాసము ... భా. 105.

టీ. స్ఫురదతిరిక్తకీర్తిమంతులు=ప్రకాశించు కీర్తిగలవారు, అగుపురుషుల=ఐనకొడుకుల, కాంచినగాక=కన్నగాక, మూర్ఖముష్కరుల=అవివేకపు దుర్మార్గుల, కనంగన్=కాంచిన, తేజములు=కీర్తులు, కల్గవుగా=రావుగదా, మణి...భరణములు=మణులుదాపిన యుంగరములు, అంగుళంబులన్=వ్రేళ్ళను, శుభస్థితి=శుభకరముగా, పెట్టినగాక=ఉంచినగాక, గాజుటుంగరములు, పెట్టినందున=ఉంచినందున, వికాసము=ప్రకాశము, కల్గునటయ్యా=ఉండునా

తా. వ్రేళ్ళకు మణులుదాపిన యుంగరములున్న ప్రకాశముండును కాని గాజుటుంగరములుదాల్చిన ప్రకాశముండదు. మంచికీర్తినార్జించుపుత్రులున్న ప్రకాశించునుగాని దుర్మార్గులున్న ప్రకాశింపదు.

ఉ. సేనగ వాంఛితాన్నము భుజింపఁగలప్పుడు కాక లేనిచో
మేనులు డస్సియుంట నిజమేకద దేహులకగ్ని హోత్రుఁడౌ
నే నిజభోజ్యముల్ గుడుచునేనియుఁ బుష్టివహించు లేనినాఁ
డూని విభూతిలోఁ నడఁగియుండఁడె తేజముతప్పి భా. 106.

టీ. సేనగ=మిక్కిలిగ, వాంఛితాన్నము=ఇష్టమయిన యన్నము, భుజింపఁగలప్పుడు=తినునాడు, కాక=తప్ప, లేనిచో=అట్లుతిననినాడు, దేహులకు=జంతువులకు, మేనులు=శరీరములు, డస్సియుంట=చిక్కియుంట, నిజమేకద=సత్యమేకదా, అగ్నిహోత్రుఁడౌనేని=(మిక్కిలిప్రకాశముగల) అగ్నిహోత్రుఁడయినను, నిజభోజ్యముల్=తనకుతగిన యాహారములు, కుడుచునేని యు=తిన్నచో, పుష్టివహించు=పెంపొందును; లేనినాడు=అదిలేనప్పుడు, తేజముతప్పి=కాంతిబాసి, విభూతిలో=బూడిదలో, అడఁగి యుండడె=పడియుండడా,

తా. కావలసినయాహారము తుష్టిగతిన్నకాదు మేనులు వికాసము కలిగియుండును, అగ్నిహోత్రుఁడయినను తగినయాహారము లేనినాడు మసిగప్పి నశించును

ఉ. వాలి నిజప్రబుద్ధి తిరమైనవిధంబునఁ బెట్టుబుద్ధు లా
వేళల కంతెగాని మఱి వెన్కకునిల్వవు హేమకాంతి యె
న్నాళుల కుండుఁగాని యొకనాఁడు పదంపడి సానఁబట్టినన్
దాళుక యుండునే యినపటాటకుఁ జాయలుపోక భా. 107.

వాలిన=ఆసక్తిని, నిజప్రబుద్ధి=తనంతటకలిగినబుద్ధి, తిరమైనవిధంబున=నిలిచియున్నవిధమున, పెట్టుబుద్ధులు=తెచ్చికొన్నబుద్ధులు, ఆవేళకు=ఆసమయమునకు, అంతె కాని, మఱివెన్కను, నిల్వవు=తరువాతనుండవు, హేమకాంతి=బంగారువన్నె, ఎన్నాళులకైన=ఎన్నిదినములకైన, ఉండునుగాని=నిలుచునుకాని, ఒకనాడుపదంపడి=ఒకదినమైనవెనుక, సానబట్టినన్, ఇనుపటాటకు=ఇనుపరేకునకు, చాయలు=వన్నెలు, పోక=నశింపక, తాళుకయుండునే=నిలిచియుండునా.

తా. స్వతస్సిద్ధముగ కలిగినబుద్ధి నిలుచును. తెచ్చిపెట్టికొన్నబుద్ధి నిల్వదు బంగారునకు కాంతినిలిచినట్లు సానబట్టిన యినుపరేకుకాంతులు నిల్వవు.

ఉ. హీనకులంబునందు జనియించినవారికి సద్గుణంబు లె
న్నేనియుఁ గల్గియున్న నొకనేరము చెందకపోదు పద్మముల్
భూనుతిఁ గాంచియున్ బురదఁ బుట్టుటవల్ల సుధాకరోదయం
బైన సహప్యామొందవె ప్రియంబునఁ జూడఁగ లేక భా. 108.

టీ. హీనకులంబునందు=తక్కువజాతియందు, జనియించినవారికి=పుట్టినవారికి, సద్గుణంబులు=మంచిగుణములు, ఎన్నేనియు=మిక్కిలియు, గల్గియున్న=పుట్టియున్న, ఒకనేరము=ఒకతప్పు, చెందకపోదు=పొందకయుండదు, పద్మముల్=తామరపూవులు, భూనుతిగాంచియున్=భూమియందు పొగడ్త చెందియు, బురద=మంటియందు, పుట్టుటవల్ల=జనించుటచేత, సుధాకరోదయంబైన=చంద్రోదయమైన, (బురదలోపుట్టినవికనుక పాలసంద్రమునం

బుట్టినవానిని జూచి యసహ్యపడెనని భావము) అనఁగా జన్మస్థానమునీచమై
నది కనుక నుత్తముఁడయినతావున బుట్టినవాని జూచి సహింపజాలఁడని గ్రహిం
పనగు, ప్రియంబున = ప్రేమతో, చూడఁగలేక = చూడలేక, అసహ్యమందద
వె = రోఁతచెందదా. తాత్పర్యము సులభము.

ఉ. ఇంచుక నేర్పు చాలక విహీనతఁ జెందిన నాకవిత్వము న్
మించు వహించె నీకతన మిక్కిలి రాణ్పునఁ దోలుబొమ్మలన్
మంచివివేకి వాని తెరమాటున నుండి ప్రశస్తకీర్తి నా
డించిన నాడవే జనులడెందము లింపవె శ్రీభాస్కరా. 109

టీ. భాస్కరా, ఇంచుక నేర్పు = కొంచెము నేర్పు, చాలక = సరిపడక, వి
హీనత = తక్కువ, చెందిన నాకవిత్వము = పొందిన నాకవిత, నీకతన = నీకంకిత
మిచ్చుటచేత, మిక్కిలి = అధికముగా, మించువహించె = ప్రకాశించెను, మంచి
వివేకి = మంచితెలివిగలవాఁడు, తోలుబొమ్మలను, తెరమాటుననుండి = తెర
చాటుననుండి, ప్రశస్తకీర్తి = బాగుగ, ఆడించిన, ఆడవే = ఆడుచుండవా, జను
లడెందము = మానవుల మానసము, ప్రీతి = సంతోషముతో, నించవె = నిండ
జేయవా.

తా. భాస్కరా, మంచినేర్పులేక చెప్పఁబడియున్న నాకవిత్వము నీనా
మాంకితమగుటచే మిక్కిలి రాణింపకమానదు. తెరచాటుననుండి నేర్పుగల
వాఁడాడించుతోలుబొమ్మలు జనులహృదయములకానందము కలిగించుటలేదా.

భాస్కరశతకము సమాప్తము.

శతకములు.

శరథి శతకము టీకా తాత్పర్య సహితము		0—4—0
భాస్కర శతకము	,,	0—4—0
సుమతి శతకము	,,	0—8—0
వెంకటేశ్వర శతకము	,,	0—4—0
మానసబోధ శతకము	,,	0—4—0
బాలరామాయణము	,,	0—3—0
అంబరీషోపాఖ్యానము	,,	0—4—0
శ్రీకాళహస్తీశ్వర శతకము	,,	0—6—0
కుచేలోపాఖ్యానము	,,	0—4—0
రుక్మిణీ కల్యాణము	,,	0—8—0
గజేంద్రమోక్షము	,,	0—8—0
సప్తమస్కంధము	,,	1—8—0
అమరకోశము	,,	1—0—0
డిటో. క్యాలికోబయిండు	,,	1—12—0
నరసింహ శతకము	మూలము	0—2—0
ధాశరధి శతకము	,,	0—2—0
వేణుగోపాలశతకము	,,	0—2—0
దేవకీనందన శతకము	,,	0—1—0
కృష్ణ శతకము	,,	0—2—0
నారాయణ శతకము	,,	0—1—0
సుమతి శతకము	,,	0—1—0

[illegible]మాదేటి సన్యాసయ్య, ఆంధ్రా బుక్కుడిపో,

13491